జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | గురువారం 4 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

వాటిని పీపీపీ మోడల్‌లో అభివృద్ధికి చర్యలు

విజయవాడ, తిరుపతిలో మల్టీ పర్పస్ కాంప్లెక్స్ ల నిర్మాణం

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి**

లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ సలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై - మిగతా3లో




## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

- గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు
- "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం..
- ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాను
- అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు
- గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది
- అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది

## రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే

# ఖబడ్దార్

- కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారు
- దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశాం
- రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నాం
- "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం
- యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు




**అమరావతి**

అన్ని జిల్లాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో ఎరువుల లభ్యతపై సీఎం మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలనే యూరియాను దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దారి మళ్లించిన వారిపై కేసులు నమోదు చేశామని, రూ.3కోట్ల విలువైన యూరియాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ ఎరువులపై విష ప్రచారం చేస్తోందని - మిగతా3లో

## భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

- కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు
- గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం
- భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యాతో చర్చలు



## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో ఏపీ చేనేత వస్త్రాలు

- ఆయా సంస్థలతో ఒప్పందం
- పెరిగిన చేనేత వస్త్రాల వినియోగం
- నేతన్నలకు 365 రోజుల ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అనంతపురం**

చేనేత వస్త్రాలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జియో మార్ట్‌లలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈమేరకు ఆయా సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల వినియోగదారులకు నేరుగా వారి ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. సీఎం చంద్రబాబు నాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది. - మిగతా3లో



## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..

- పౌరసత్వ నిబంధనలు సడలింపు
- ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తాం
- తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం

## ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని

# నడుపుతారా?

- యూరియా కొరత, రైతుల అవస్థలపై వైఎస్ జగన్ ట్వీట్
- చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై ఆగ్రహం
- "మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే
- బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు?
- మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు
- పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ?



**తాడేపల్లి**

"చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు.. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా?" అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. "మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. - మిగతా3లో

## 'పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే'

- రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించిన రాఘవ్ చద్దా
- 'ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం
- పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తాం





## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం

- పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలనలో ఉన్నట్లు సీఎం వెల్లడి
- సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయి
- కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయి



## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం

- భాజపా తీర్థం పుచ్చుకుంటారని విమర్శలు
- సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు
- పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు
- రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు

# భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

**న్యూ ఢిల్లీ :** పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఊటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు



ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.ఎస్-400 రక్షణ వ్యవస్థ అంటే ఏంటి?ఎస్-400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్-400 మిస్సైళ్లు.. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు.ఎస్-400 ప్రపంచం లోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ-90 ట్యాంకులు, ఏకే-203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.

## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం

**బెంగళూరు:** కర్ణాటక కాంగ్రెస్‌లో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు. పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు చేసుకుం టున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న భాజపాలో చేరబోతు న్నారంటూ ఇటీవల ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ వ్యాఖ్యానిం చారు. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు వినిపించాయి. తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. భాజపాలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారని ప్రత్యారోపణలు చేశారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత(డీకే శివకుమార్) వెంట వెళ్లబోతున్నారని జోస్యం చెప్పారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేరు ప్రస్తావించకుండానే రాజేంద్ర పలు విమర్శలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా ఆయన కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజన్న పదవి పోవడం వెనక కొందరి 'రహస్య హస్తం' ఉందని రాజేంద్ర రాజన్న ఆరోపించారు. 'కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని రాజన్న చెప్పారు. కాంగ్రెస్ వల్లే పదవి దక్కిందని, చివరివరకు అందులోనే కొనసాగుతానని ఇదివరకే స్పష్టం చేశారు' అని వెల్లడించారు.

## వాటి గురించి ఏనాడైనా ప్రశ్నించారా.. మరి వీటిపై ఎందుకు మాట్లాడుతున్నారు

**ఇంటర్నెట్‌డెస్క్:** వీధి కుక్కల అంశంపై ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన ఓ చిత్రంలోని డైలాగ్ వైరల్ అవుతోంది. అంతేగాకుండా మీడియా అడిగిన ప్రశ్నకు తాజాగా ఆయన స్పందించారు. కమల్ హాసన్ నటించిన 'ఆళవందాన్' చిత్రం 2001లో విడుదలైంది. అందులో శునకాల గురించి ఉన్న ఓ డైలాగ్ ప్రస్తుతం తమిళనాడులో వైరల్‌గా మారింది. "నేను పెంచిన కుక్కను నేను ఎలా చంపగలను. ఒకవేళ అది పిచ్చిది అయితే మాత్రం దానిని చంపాలి" అని ఆ చిత్రంలో ఒక సంభాషణ ఉంది. వీధి కుక్కల సమస్య గురించి ఆయన ఎన్నో ఏళ్ల క్రితమే అవగాహన కల్పించారంటూ దానిపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఈ తరుణంలో చెన్నై విమానాశ్రయంలో కమల్ మీడియాతో మాట్లాడారు. "ఈ సమస్యకు పరిష్కారం చాలా సులభం. ఎన్నో శతాబ్దాల పాటు భారాన్ని మోసిన గాడిద ఈ రోజు కనుమరుగైనందుకు ఎవరైనా చింతిస్తున్నారా..? వాటిని రక్షించడం గురించి ఎవరైనా మాట్లాడారా..?అన్ని ప్రాణులను కాపాడమని కేవలం కుక్కల విషయంలోనే ఎందుకు మాట్లాడుతున్నారు..?" అని ప్రశ్నించారు.

వివక్ష పోయి గౌరవం పెరిగింది!

వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని కొన్నివారాల క్రితం ఆదేశించింది.

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1218/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V Greater Mumbai Region, Mumbai, viz.

1) Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 1-01.22 gunta (4,987 sq. yards) comprising of Survey No. 108 (part) admeasuring Acre 0-25.22 gunta (3,051.62 sq.yards), Survey No. 112 (part) admeasuring Acre 0-08 gunta (968 sq.yards), and Survey No. 113 (part) admeasuring 0-08 gunta (968 sq.yards), of Upperpally Village Rajendra Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana Purchased from The Green Park Co-Operative Housing Society Limited for consideration of Rs. 5,66,77,500/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of Publication of this notice, If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1220/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V, Greater Mumbai Region, Mumbai, viz.

Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 1-20.24 gunta (7,289.04 sq. yards) comprising of Survey No. 72 (part) admeasuring Acre 0-19 gunta (2,299 sq. yards) and Survey No. 73 (part) admeasuring Acre 1-01.24 gunta (4,999.04 sq.yards) of Upperpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District, Hyderabad, Andhra Pradesh (now Telangana) purchased from Shri. Atigadda Venkateshwara Reddy & 9 others for consideration of Rs. 9,05,10,600/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of publication of this notice, If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1218/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V Greater Mumbai Region, Mumbai, viz.

1) Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 1-01.22 gunta (4,987 sq. yards) comprising of Survey No. 108 (part) admeasuring Acre 0-25.22 gunta (3,051.62 sq.yards), Survey No. 112 (part) admeasuring Acre 0-08 gunta (968 sq.yards), and Survey No. 113 (part) admeasuring 0-08 gunta (968 sq.yards), of Upperpally Village Rajendra Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana Purchased from The Green Park Co-Operative Housing Society Limited for consideration of Rs. 5,66,77,500/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of Publication of this notice, If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1217/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V, Greater Mumbai Region, Mumbai, viz.

Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 0-15.26 gunta (1,846.46 sq. yards) bearing Survey No. 72 (part) of Upperpally Village Rajendra Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Andhra Pradesh (now Telangana) purchased from Shri Atigadda Venkateshwara Reddy & 9 Others for consideration of Rs. 2,36,91,150/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of publication of this notice. If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE, GREATER MUMBAI REGION MUMBAI**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai- 400 030.

**PUBLIC NOTICE**

Change Report No. **ACC/ V/ 1219/ 2024**
Under Section 22 of the Maharashtra Public Trusts Act, 1950
In the matter of **"Muniwar Abad Charitable Trust" bearing P.T.R. No. E-4857 (M)**
Filed by **Mr. Ahmed Akbarali Sundrani**

To,
All concerned having interest -

WHEREAS the above Reporting Trustee of the above trust has filed Change Report, under Section 22 of the said Maharashtra Public Trust Act, 1950 for bringing the below described property on the record of the above named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner- V Greater Mumbai Region, Mumbai, viz.

Whether the property is the property of the Trust and could it be registered in the trust's name?

**DESCRIPTION OF THE PROPERTY:**
**Immovable property**

Addition to fixed assets as the Trust purchased the land at Hyderabad Plot of Land admeasuring Acre 0-31.76 gunta (3,842.96 sq. yards) comprising of Survey No. 73 (part) of Upperpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District, Hyderabad, Andhra Pradesh (now Telangana) purchased from Smt.Atigadda Himajwala for consideration of Rs. 4,77,23,700/-

This is to call upon you to submit your objection, if any, in the matter before the Ld. Assistant Charity Commissioner-V, Greater Mumbai Region, Mumbai, at the above address within 30 days from the date of publication of this notice, If no objection is received within the stipulated time then further Inquiry would be completed. Necessary Orders will be passed.

Given under my hand and Seal of the Hon'ble Joint Charity Commissioner, Greater Mumbai Region, Mumbai.

This **26th** day of the month of **August, 2025.**

Seal

**Sd/-**
**Superintendent - J,**
**Public Trusts Registration Office,**
**Greater Mumbai Region, Mumbai.**

## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..




**ఇంటర్నెట్ డెస్క్:** పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. "అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుంది. చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడికైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చు." అని హోంశాఖ వెల్లడించింది.

**ఏమిటీ సీఏఏ నిబంధనలు?**

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ - 2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం



**గౌహతి:** అస్సాంలో కేవలం ముగ్గురు విదేశీయులకు మాత్రమే పౌరసత్వ సవరణ చట్టం 2019 కింద భారతీయ పౌరసత్వాన్ని కల్పించినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకోగా, దాంట్లో ముగ్గురికే పౌరసత్వం ఇచ్చినట్లు చెప్పారు. సీఏఏ ద్వారా లక్షల సంఖ్యలో విదేశీయులు పౌరసత్వం పొందే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో అస్సాం సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడించారు. సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయని, కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయని, దీన్ని బట్టి మీరే అర్థం చేసుకోవాలని సీఎం అన్నారు. కొత్త సీఏఏ చట్టం కింద పౌరసత్వం పొందిన తొలి వ్యక్తిని దులన్ దాస్‌గా గుర్తించారు. అతని వయసు 50 ఏళ్లు. ఆగస్టు 2024లో ఆయనకు భారతీయ పౌరసత్వం వచ్చింది. బంగ్లా, పాక్, ఆఫ్ఘన్ దేశాల్లో మతపరమైన వేధింపులకు గురై భారత్‌లో ఆశ్రయం కోసం వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, క్రైస్తవులు, బౌద్ధులకు పౌరసత్వం కల్పించేందుకు సర్కారు సీఏఏ చట్టాన్ని తయారు చేసింది. అయితే 2014, డిసెంబర్ 31వ తేదీ లోపు ఇండియాలోకి ప్రవేశించి, అయిదేళ్లు పూర్తి చేసుకున్న వారికి పౌరసత్వం ఇవ్వనున్నారు.

## 'పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే'..





**చండీగఢ్:** భారీ వర్షాలు, వరదలకు ప్రభావితమైన పంజాబ్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ రాఘవ్ చద్దా రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించారు. పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆయన తన ఎంపీలాడ్స్ నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 'ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం' అని భావోద్వేగంతో అన్నారు. ఒక వీడియో ద్వారా పంజాబ్ ప్రజలకు సంఘీభావం తెలిపారు. ప్రతి ఒక్కరి భద్రత కోసం ప్రార్థించారు. వరదల కారణంగా 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం తెలిపారు. కాగా, పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తామని రాఘవ్ చద్దా తెలిపారు. రూ.3.25 కోట్ల సహాయాన్ని పంజాబ్‌లోని రెండు అత్యంత ప్రభావిత జిల్లాలైన గురుదాస్‌పూర్, అమృత్‌సర్‌కు కేటాయించినట్లు చెప్పారు. గురుదాస్‌పూర్ జిల్లాలోని వరద రక్షణ కట్టలను బలోపేతం చేయడానికి, మరమ్మతుల కోసం రూ.2.75 కోట్లు, అమృత్‌సర్ జిల్లాలో సహాయ, పునరావాస పనులకు రూ.50 లక్షలు ఇస్తానని ఆయన తెలిపారు. మరోవైపు చరిత్రలో అత్యంత దారుణమైన వరదలతో పంజాబ్ పోరాడుతున్నదని రాఘవ్ చద్దా తెలిపారు. పంజాబ్ వరదల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని చెప్పారు. వరదలతో అతలాకుతలమైన రాష్ట్రానికి మద్దతు కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. వరద బాధిత ప్రజలకు సహాయ సహకారాలు అందించిన భారత సైన్యం, బీఎస్‌ఎఫ్, పంజాబ్ పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్, ఎన్జీవోలు, పౌర సమాజం, స్థానిక యువత, విపత్తు నిర్వహణ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తే ఖబడ్దార్

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. "సకాలంలో యూరియా, ఎరువులు సరఫరా చేయడమే మా లక్ష్యం. యూరియాకు సంబంధించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. త్వరలో 2.71లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది. నాలుగేళ్లలో సగటున 36.71లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడాలనుకున్నాం. గత పదిరోజుల్లో 25వేల మె.ట యూరియా పంపిణీ చేశాం. మరో పది రోజుల్లో 44,580 మె.ట యూరియా వస్తోంది. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించాం. ఆధార్ ద్వారా ఎవరికెంత యూరియా కావాలో పంపిణీ చేస్తాం. ఎరువుల అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. రాష్ట్రంలో నేర్థులు ఎక్కువయ్యారు. కృష్ణా జిల్లాలో యూరియా లారీని వైకాపా నేత అడ్డుకొని వివాదం చేశాడు. రైతుల ముసుగులో వైకాపా కార్యకర్తలు రాజకీయాలు చేస్తే ఖబడ్దార్. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారని ఎవరు చెప్పారు? ప్లాంట్ సమర్థతను పెంచడానికి కొన్ని సర్వీసులను ఔట్‌సోర్సింగ్ చేస్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.12వేల కోట్లు నిధులు వచ్చాయి. ఔట్‌సోర్సింగ్ నెపంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఫేక్ రాజకీయాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. సామాజిక మాధ్యమాల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించం.




ఎరువుల కొరత ఉందని చెబితే.. అక్కడికి నేనే వెళ్తా. నిజంగా యూరియా కొరత ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటాం. యూరియా కొరత లేకున్నా దుష్ప్రచారం చేస్తే జైలులో వేస్తాం.

ప్రతిపక్ష హోదా అడగడానికి వైకాపాకు బుద్ధి ఉందా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేము కాదు.. ప్రజలు. వాళ్ల అరాచకాలు చూసి.. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. గులకరాయి, గుండెపోటు, కోడికత్తి డ్రామా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజా సమస్యలపై శ్రద్ధ ఉంటే.. అందుకు అనుగుణంగా పనిచేయాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అదొక ఫేక్ పార్టీ.. ఆ మాట అన్నది అందుకే..**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఒక ఫేక్ పార్టీ అని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక ప్రభుత్వాలు, అనేక నాయకులు, ముఖ్యమంత్రులను చూశానని.. కానీ ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదన్నారు. వైసీపీ ఒక ఫేక్ పార్టీ అని, నేరాలను నమ్ముకున్న ఆ పార్టీ.. నిత్యం విషప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. అందుకనే తాను వైసీపీని విషవృక్షం అని పిలుస్తున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది పంట పొలాల్లో ఫెర్టిలైజర్ వినియోగాన్ని కాస్త తగ్గించి.. 33 లక్షల మెట్రిక్ టన్నులు వాడేలా చూస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం ఒక టార్గెట్ పెట్టుకుని.. అన్ని జిల్లాలో ఎరువులు అందిస్తోందన్నారు. జిల్లాల వారీగా అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ వివరాలను వెల్లడిస్తున్నామని తెలిపారు. 94892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. మార్క్‌ఫెడ్‌కి సంబంధించి 81750 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది రైతులు యూరియాను అత్యధికంగా వాడారని, రెండు పంటలు వేయడంతో యూరియా వాడకం పెరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

# ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా?

-మొదటిపేజీ తరువాయి

మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరో వైపు ప్రైవేటు వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. %ఉూాజూ%లకు, %=దీఖ%లకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో %=దీఖ%ల ద్వారా 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే సప్లైచేశాం. %ఉూాజూ%ల ద్వారా మార్కెట్ రేటు కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్ల కోసం కాదా? ..మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. ..క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు.

..ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025



టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది.

..మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. "మేం ఏర్పాటు చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. పంటలు, వాటికి లభిస్తున్న ధరలపై రియల్‌టైం డేటా ను మూలనపడేశారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకేల వ్యవస్థను నాశనం శారు. ఉచిత పంటలబీమా కు పాతరవేశారు. . మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే.

%..ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ" అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా






నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్‌ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌ల్లో ఏపీ చేనేత వస్త్రాలు

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు.


## లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కానీయం

-మొదటిపేజీ తరువాయి

సమీక్షలో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి

**విశాఖపట్నం:** ప్రజాధనంతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాఖ (పిచ్చి ఆసుపత్రి)గా మార్చాలని గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతి రాజు సలహా ఇచ్చారు. క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఆయనకు సన్మాన సభ



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడారు. "అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. చాలా ఏళ్లు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాను. అప్పుడు సంక్షేమం కోసం అప్పులు చేసేవారు. కానీ, గత ప్రభుత్వంలో అన్ని తాకట్టులో పెట్టడం చూశా. విశాఖలో ప్రజాధనంతో కట్టిన రుషికొండ ప్యాలెస్ పెచ్చులు ఊడిపోయాయని తెలిసింది. అదే రూ.600 కోట్లు ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేది. ఈ ప్యాలెస్‌ను ఏం చేయాలని ప్రభుత్వం ప్రజలను అడుగుతోంది. దానిని పిచ్చి ఆసుపత్రి చేస్తే మంచిదని నా ఉచిత సలహా. కనీసం దానిని కట్టిన దుర్మార్గులకి ఆ సముద్ర గాలి తగులుతుంది. ఆ భవనాల ద్వారా ఎలాంటి ఆదాయం రాదు. ప్రజాధనాన్ని ప్రజా హితం కోసం వాడాలి. మన అందరినీ ఇబ్బంది పెట్టారు. మనో ధైర్యంతో నిలబడాలి.. లొంగిపోకూడదు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలిన వారికి మనమేం విలువ ఇస్తున్నామో ఆలోచించాలి. మన వీర సైనికులు ప్రపంచానికి మన సత్తా చూపించారు. అన్ని దేశాలకు ఒక పాఠం నేర్పించాం" అని అశోక్‌గజపతిరాజు అన్నారు.

## జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.


## సంపాదకీయం

# గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా

దాదాభాయి నౌరోజీ కాంగ్రెస్ పార్టీకి వాస్తవానికి ప్రాతఃస్మరణీయులు. ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఆయన ఒకరు. మూడు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ వార్షిక సభలకు అధ్యక్షత వహించిన నాయకులు. నౌరోజీ జీవిత చరిత్ర 19 వ శతాబ్దంలో భారతీయ జాతీయవాదుల పోరాటాలను స్పష్టంగా తెలుపుతుంది. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తారు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించారు. 1892 నుండి 1895 వరకు ఇంగ్లాండ్ చట్టసభ అయిన యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. ఆయన ఆ పదవి పొందిన మొదటి ఆసియా వ్యక్తి. దాదాభాయ్ నౌరోజీ (సెప్టెంబర్ 4, 1825 – జూన్ 30, 1917) పార్సీ మతానికి చెందిన విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకులు, బ్రిటీష్ చట్టసభ సభ్యుడైన తొలి ఆసియా ఖండ వాసి అయిన దాదాభాయ్ నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, బొంబాయిలో నవసారిలో ఒక పార్సీ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మత పురోహితులు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల ఎలిఫెన్‌స్టోన్ ఇనిస్టిట్యూట్‌లో చదివారు. తరువాత అక్కడే ఆచార్య పదవిని పొందారు. మహిళలకు విద్యను ప్రోత్సహించ దానికి జరిగిన ప్రత్యేక తరగతులలో ఆయన బోధించారు. తన జొరాష్ట్రియన్ మతంలో సంస్కరణల కోసం ఆయన పాటు పడ్డారు. నౌరోజీ ఆలోచనలు, ఆర్థికశాస్త్రంపై ఆధారపడినవి. కామా అండ్ కో' అనే కంపెనీలో భాగస్వామి కావడానికి 1855 సంవత్సరంలో ఆయన లండన్ వెళ్లారు. ఆ కంపెనీ లివర్‌పూల్ లో బ్రిటన్‌లో స్థాపించబడిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. భారత స్థితి గతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పారు. నౌరోజీ ఇంగ్లాండ్‌లో లిబరల్ పార్టీలో చేరారు. మూడేళ్లలో దాదాభాయ్ రాజీనామా చేసి, తన సొంత వ్యాపార సంస్థ 'దాదాభాయ్ నౌరోజీ అండ్ కో.' ప్రాంభించారు. ఇంగ్లండ్‌లో భారతీయుడు స్థాపించిన తొలి వాణిజ్య సంస్థ అదే. 1865 నుండి 1866 వరకు, లండన్ విశ్వ విద్యాలయ కళాశాలలో గుజరాతీ భాషా ఉపాధ్యాయులుగా కూడా పనిచేశారు. 1865 లోనే, భారతీయ రాజకీయ, సామాజిక మరియు సాహిత్య సమస్యలు మరియు విషయాలను చర్చించి, ఇంగ్లాండ్ ఓటర్లకు అనుకూలంగా మార్చడం ఉద్దేశ్యంతో దాదాభాయ్ నౌరోజీ 'లండన్ ఇండియన్ సొసైటీ'ని స్థాపించారు. ఆయన 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్' ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యొక్క ప్రధాన సంస్థ, స్థాపన ప్రధాన ఉద్దేశం బ్రిటిష్ వారి ముందు భారతీయుల శక్తిని బలోపేతం చేయడం. 1874 లో బరోడా ఇన్స్టిట్యూట్ యొక్క మున్షి పోస్ట్ బాధ్యతను స్వీకరించారు. 1875 లో, అతను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు అయ్యారు. నౌరోజీ 1886 లో మొదటిసారిగా బ్రిటిష్ పార్లమెంట్ పదవి కోసం పోటీ చేసి, ఓటమి పాలు కాగా, 1892 లో తన రెండవ ప్రయత్నంలో విజయం సాధించి, హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైనారు. బ్రిటిష్ పార్లమెంటులో ఎన్నికైన మొదటి ఆసియా వ్యక్తిగా 1892 నుండి 1895 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్?డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొన సాగారు. బ్రిటిష్ పార్లమెంట్ లో భారత ఉప ఖండంలో వలస రాజ్యాల దోపిడీ సమస్యను మొదట లేవనెత్తారు. 1895 సంవత్సరానికి భారత వ్యయంపై రాయల్ కమిషన్ సభ్యులుగా కూడా నియమించ బడ్డారు. బరోడా మహారాజు శయాజీరావు గైక్వాడ్ కాలంలో సంస్థాన దివానుగా పని చేసారు. 1874 లో, ఆయన బరోడా ప్రధాన మంత్రి, 1885 నుండి 1888 వరకు ముంబై శాసన మండలి సభ్యుడయ్యారు. అలా ప్రజా జీవితంలో ప్రవేశించిన ఆయన "గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా" గా ప్రసిద్ధి గాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులు సురేంద్రనాథ్ బెనర్జీతో పాటు వ్యవస్థాపకుల్లో ఒకరు. 1886 లో నౌరోజీ దాని అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1893 లో లాహోరులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి రెండోసారి అధ్యక్షత వహించారు. 1906 లో జరిగిన కలకత్తా సమావేశానికి కూడా అధ్యక్షత వహించి మూడు సార్లు ఈ పదవి పొందిన తొలి నాయకులుగా అవతరించారు. దాదాబాయి నౌరోజీ పలు గ్రంథాలు రచించారు. ఆయన రాసిన పుస్తకం "పావర్టీ మరియు అన్బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ తరలిస్తున్న నిధుల గురించి వివరించిన మొదటి పుస్తకం. అలాగే పార్సీల మర్యాదలు మరియు ఆచారాలు, యూరోపియన్ మరియు ఆసియాటిక్ జాతులు, భారత దేశానికి కావలసినవి మరియు సాధనాలు, భారత దేశంలో పేదరికం మరియు బ్రిటిష్ రహిత నియమం, పార్సీ మతం తదితర రచనలు చేశారు. ఆయన 30 జూన్ 1917 న మరణించారు. బ్రిటిష్ పార్లమెంటులో భారతీయుల కోసం వాదించిన, బ్రిటిష్ విధానాలను విమర్శించిన నిజమైన జాతీయ వాది దాదా భాయిని ప్రతి భారతీయుడు గుర్తెరగాల్సిన అవసరం ఉంది.

# సాటిలేని మేటి జ్యోతిశ్శాస్త్ర ఘనాపాఠి

కాలచక్రంతో పాటు గ్రహగతులనూ, జ్యోతిశ్శాస్త్రాన్నీ కూలంకషంగా అధ్యయనం చేసి అక్షరాలకూ, సంఖ్యలకూ బ్రహ్మముడులు వేస్తూ ఒక వ్యక్తి పేరులోంచి వారు పుట్టిన సమయాన్ని వెలికి తీసేందుకు తెలుగు భాషలోని అసంఖ్యాక గుణింతాలతో కూడిన ఒక నిర్దిష్ట సూత్రం రూపొందించి దాని ఆధారంగా జాతకాలను అధ్యయనం చేస్తూ జ్యోతి శ్శాస్త్రంలో ఓ వినూత్న ధోరణిని ప్రవేశపెట్టి ఆ శాస్త్రం విలువను ప్రపంచానికి అందిస్తూ ఎందరికో భవిష్యన్మార్గదర్శకం చేసింది ఒక ఆంధ్రుడేనే విషయం చాలా మందికి తెలియదు. అప్పటి వరకూ అనుసరిస్తున్న గణన పద్ధతిలో ఖచ్చితత్వం సరిగా లేక, లోప భూయిష్టమై, తప్పుల తడకలతో నడకలు సాగిస్తున్న ప్రపంచ కాలచక్ర గతులు సరిచేసే నిమిత్తం 45 బి.సి నుంచి 5,555 ఎ.డి వరకూ ఆంగ్ల క్యాలెండర్‌ను సరిదిద్ది సరికొత్త భమిడిపాటి కేలెండర్‌ను రూపొందించిన మేటి విజ్ఞానవేత్త మన తెలుగుబిడ్డ కావడం అది నిజంగా గర్వకారణ అంశం కాక మరేమిటి? సూర్యుని చుట్టూ భూమి చేసే భ్రమణానికి పట్టే సమయం 365.25 రోజులంటూ ప్రపంచం అప్పటి వరకూ నమ్ముతున్న సూత్రాలను తిరగరాసి, ఈ భ్రమణానికి 365.2422 రోజులు పడుతుందంటూ గణిత సూత్రాల ఆధారంగా ఖచ్చితంగా నిరూపించి నిర్ధారించిన మహా శాస్త్రవేత్త, సాటిలేని జ్యోతిశ్శాస్త్ర మేటి ఘనా పాటి భమిడిపాటి రాధాకృష్ణ. భాషా వ్యాకరణ, ఖగోళ, గణితశాస్త్ర సూత్రాలతో అనుసంధానమై నిర్దిష్ట ఫలితాలను నిక్కచ్చిగా అందించే విజ్ఞాన గని అని నిరూపించి, తన వాస్తవిక దృక్పథాన్ని నిరూపించు కున్న వ్యక్తిత్వం ఆయన సొంతం. రాధాకృష్ణ వ్యాకరణ, ఖగోళ, గణిత శాస్త్రాలను అనుసంధానించి అధ్యయనం చేయడం ద్వారా జ్యోతిశ్శాస్త్ర మూలాలను మర్ధించి అసామాన్య జ్యోతిశ్శాస్త్రవేత్తగా ప్రశంసా పాత్రులైనారు. జ్యోతిశ్శాస్త్రంలో పూర్వం నుంచీ ఉన్న ఆ శాస్త్ర గ్రంథాలైన సారావళి, బృహజ్జాతకం, పరాశర గ్రంథం, జాతక మార్తాండ, జాతక సర్వస్వం, జాతక చంద్రిక, కేరళీయం ఇత్యాది గ్రంథాల్లో నిర్దిష్ట అంశంపై పరస్పర విరుద్ధమైన ఫలితాలు పేర్కొనబడడం రాధాకృష్ణ గమనించారు. అనంతరం వాస్తవిక దక్పథంతో ఈ శాస్త్ర గ్రంథాల నిగ్గు తేల్చేందుకు 40 ఏళ్ల పైబడిన వారికి చెందిన 2,600 జాతకాలు, 72 మంది కవలల జాతకాలు సేకరించి పరిశోధించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇంగ్లీషు




కాలెండర్‌లో తప్పు ఉందని రుజువు చేసి, దానిని సరి చేసుకొనే విధానాన్ని సూచిస్తూ 1990లో "ది భమిడిపాటి కేలెండర్"ను ఆంగ్లంలో పుస్తక రూపంలో ప్రచురించారు. జపాన్, లండన్ లాంటి విదేశాల్లో ఈ క్యాలెండర్ విడుదలై, విక్రయించ బడి సంచలనం సష్టించింది. ప్రపంచంలో ఇటువంటి ప్రయత్నం ఇదే తొలిసారి కాగా అయన అపూర్వ కృషి... విజ్ఞులు, విమర్శకుల మన్ననలందుకుంది. ఇది ఆంధ్రులందరికీ గర్వకారణం. తన మరణాన్ని సూచించేలా అన్యాపదేశంగా సెప్టెంబర్ 4వ తేదీన ఈ లోకాన్ని వదులుతానని ముందుగానే తన డైరీలో రాసుకున్న రాధాకృష్ణ రాతలు ఆయన నుదుటి మీద గీతలేనన్న వాస్తవాన్ని ఎవరూ ఊహించ లేకపోవడం గమనార్హం. భమిడిపాటి రాధాకృష్ణ 24-11-1929 వ తేదీన రాజమండ్రిలో జన్మించారు. అక్కడే శ్రీ వీరేశలింగం ఉన్నత పాఠశాల లోను, తరువాత రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలోను విద్యాభ్యాస్యం చేసి, 1949లో బీ.ఎస్సీ పట్టభద్రు లయ్యారు. తండ్రి శ్రీ కామేశ్వరరావు ఖ్యాతిగాంచిన హాస్య రచయిత కాగా... ఆయన రచనాభినివేశాన్ని తన జీన్స్‌లోనూ జీర్ణించుకున్నారు రాధాకృష్ణ. భమిడిపాటి రాధాకృష్ణ (నవంబరు 24, 1929 – సెప్టెంబరు 4, 2007) లబ్ధ ప్రతిష్టులైన నాటక, సినీ కథా రచయిత, జ్యోతిష శాస్త్ర పండితుడు, సంఖ్యాశాస్త్ర నిపుణుడు. అయన హాస్య రచయిత. "హాస్య బ్రహ్మ" భమిడిపాటి కామేశ్వరరావు కుమారుడు. రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞశాలి. ఆయన మొదటి రచన భజంత్రీలు నాటిక. దీన్ని మొదటిసారిగా 25-2-1950 వ తేదీన రాజమండ్రిలో ఆర్ట్స్ కాలేజి పూర్వ విద్యార్థి వార్షికోత్సవ సందర్భంలో ప్రదర్శించారు. అయన 3 నాటకాలు, 6 నాటికలు రచించగా ప్రతీ ఒక్కటీ వెయ్యి ప్రదర్శనలకి పైగా ప్రదర్శింపబడి నాటకరంగ ఖ్యాతిని ఇనుమడింప చేశాయి. అవి కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువాదం అయినాయి. "ఇదేమిటి, కీర్తిశేషులు, మన స్తత్వాలు, భజంత్రీలు, దంత వేదాంతం" వంటి నాటికలు, నాటకాలు వ్రాశారు. రావుగోపాల రావు 'కీర్తిశేషులు' లోని ఒక పాత్ర ధరించడం ద్వారా గుర్తింపు తెచ్చుకుని సినీ పరిశ్రమలోనూ అడుగు పెట్టాడు. 28-1-1952న రాజమండ్రిలో జరిగిన సన్మాన సభలో, ఆ సభకి అధ్యక్షత వహించిన అక్కినేని నాగేశ్వర రావు ఆధ్వర్యాన, రాధాకృష్ణకు "దృశ్య కావ్య ధురీణ" అనే గౌరవ పురస్కారం జరిపారు. నిర్మాత దుక్కిపాటి మధుసూదన రావు ప్రోద్బలంతో సినీ రంగంలోకి ప్రవేశించి 150 సినిమాలకు కథలందించారు. ఇందులో కె.విశ్వనాథ్ తొలి చిత్రమైన "ఆత్మగౌరవం" కూడా ఉంది. బ్రహ్మచారి, కథానాయకుడు, కీర్తిశేషులు, మరపురాని కథ, విచిత్ర కుటుంబం, పల్లెటూరి బావ, ఎదురులేని మనిషి, గోవుల గోపన్న, సీతారామ కళ్యాణం, నారీనారీ నడుమ మురారి, కాలేజీ బుల్లోడు వంటి వాటితో సహా తెలుగు పలు చిత్రాలకు కథలు వ్రాశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ లకు ఆయన సన్నిహితులు. 1994 తర్వాత క్రమంగా ఆయన సినిమా రంగానికి దూరమయ్యారు. తనకు ఎంతో ఇష్టమైన గణిత రంగంపై మక్కువ చూపారు. భమిడిపాటి రాధాకృష్ణ క్యాలెండర్ పేరిట క్రీస్తుపూర్వం 45 నుంచి క్రీస్తుశకం 5555 వరకు అంటే ఆరు వేల సంవత్సరాల క్యాలెండర్ రూపొందించారు. జ్యోతిష రంగంలో కూడా ఆయనకు పట్టు ఉంది. సంఖ్యాశాస్త్ర పరంగానే కాకుండా చిన్నారుల నామకరణ సమయంలో బియ్యంలో రాసే అక్షరాలను బట్టి కూడా ఆయన జాతకాలు చెబుతారనే పేరు సంపాదించు కున్నారు. ఆయన 79 సంవత్సరాల వయస్సులో రాజమండ్రిలో మరణించారు.

# నిజాం నిరంకుశంపై ఓరుగల్లు అంకుశం
## ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్ళు

వరంగల్ ఉమ్మడి జిల్లా అంటే పోరాటాల పురిటిగడ్డ. నాడు నిజాం పాలనకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా రణం పల్లెలున్నాయి. ఆ పోరులో ఎంతో మంది బలయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ఖిలావరంగల్ కోట కడవెండి మొదలు.. దేవురుప్పుల, విస్నూరు, పెరుమాండ్ల సంకోస, పరకాల, మొగుళ్లపల్లి, నెల్లికుదురు, కొంకపాక, బయ్యారం గార్ల, బైరాన్ పల్లి ఇలా ఏ ఊరి చరిత్ర చూసినా అప్పటి నిజాం రజాకారుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన దశ్యాలే కనిపిస్తుంటాయి. ఏ గ్రామాన్ని కదిలించిన పోరాట యోధుల వీరత్వం అడుగడుగునా పలకరిస్తుంటాయి. ఆ ఉద్యమ చరిత్ర కలిగిన గ్రామాల్లో నేటికీ నాటి చెరగని జ్ఞాపకాలే తప్ప ఆనవాళ్లు లేవు. ఆ వీరులను స్మరించుకునేందుకు వారి జ్ఞాపకాలకు ఓ రూపాన్ని తీసుకొచ్చేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందనేది వారి వారసుల ఆవేదన. రజాకారులను మురికించిన "పోరు" గల్లు 77 సంవత్సరాలకు పూర్వం నాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఆనాటి పెద్దల ద్వారా తెలుసుకుంటే శరీరం గుగురు పొడుస్తుంది. ఈ సాయుధ రజాకారులు సాగించిన దురంతాలు, దోపిడీలు, గృహ దనాలు, స్త్రీల మానభంగాలు, యువకులను తుపాకులతో కాల్చి చంపడాలు వీరికి నిత్య కృత్యాలైనవి. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఏర్పడిన స్టేట్ కాంగ్రెస్ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సత్య గ్రహాల ద్వారా నిరసన ప్రకటించి తెరసాల పాలయ్యారు. మరికొందరు కాంగ్రెస్ నాయకులు నిజం స్టేట్ బోర్డర్ దాటిపోయి క్యాంపులు నిర్వహించి సాయుధ పోరాటాలతో నిజాం ఆస్తులకు నష్టం కలిగించే కార్యక్రమాలు చేపట్టారు. వీరిలో సర్దార్ జమలాపురం కేశవరావు, టి. హయగ్రీవ చారి, బొమ్మగంటి సత్యనారాయణ పాత్ర గణనీయమైనది. నిజం వ్యతిరేకతను ప్రదర్శించిన ఆర్య సమాజం పాత్ర ప్రశంసించ దగినది. అందులో నారాయణరావు పవర్ (వరంగల్), జగదీష్ ఆర్య (హైదరాబాద్), గండయ్య (రంగారెడ్డి జిల్లా) అగ్ర గన్యులు. నిజాం కారు వెళుతున్న దారిలో కాపుకాసి బాంబులు వేసినారు. కానీ ఈ ప్రయత్నం విఫలమవడంతో ఈ ముగ్గురిని అక్కడికక్కడే రాజ ద్రోహం నేరం కింద నిర్బంధించి చెరసాలకు పంపించారు. 1946లో కమ్యూనిస్టు పార్టీని, ఆంధ్ర మహాసభను నిజాం ప్రభుత్వం నిషేధించింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం చేపట్టింది. కమ్యూనిస్టు పోరాటం ఒక దిక్కు స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం మరో దిక్కు. ఆర్య సమాజం ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను ప్రజల్చడం ఇవన్నీ కలిసి నిజం పాలకులకు దడ పుట్టించింది. దీంతో నిజాం పోలీసుల సాయుధ రజాకార్ల హింసకాండ పెరిగిపోయింది. దీనికి ప్రతీకారంగా ఊరూరా సాయుధ దళాలు ఏర్పడ్డాయి. స్త్రీలు సైతం రోకలిబండలతో, కారంపొడితో తమ పాత్ర నిర్వహించారు. కమ్యూనిస్టులను నిషేధించటంతో సాహిద దళాలు అజ్ఞాతంలోకి వెళ్లి పోవడంతో గ్రామాలలో ముసలివారు, పిల్లలు, స్త్రీలు మాత్రమే మిగిలిపోయారు. సాయుధ దళాల ఆచూకీ తెలుపుమంటూ నిజాం పోలీసులు స్త్రీలను అనేక అత్యాచారాలకు గురి చేశారు. పోలీసులను ఎదిరించే వారు లేక రజాకారుల ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. వరంగల్ జిల్లాలోని చేర్యాల ప్రాంతంలోని మద్దూరు, ముస్త్యాలా, నిర్మల్, సలాక్ పూర్, వర్ధన్నపేట నియోజకవర్గంలో చౌటపల్లి, అన్నారం, కొండాపురం, కొలన్ పల్లి వందలాది గ్రామాలలో రజాకారుల దొరల భూస్వాముల చేతుల్లో సర్వం కోల్పోయిన మహిళలందరూ ఉన్నారు. వరంగల్ జిల్లా విసునూరు గ్రామానికి చెందిన దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలు చెప్పవలసినవి కావు. అతనిని ఎదిరించిన వారి నిందరినో తన గుండాల ద్వారా హతమార్చినవాడు. విసునూరు గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్యను చంపించినాడు. పాలకుర్తికి చెందిన అయిలమ్మ, వెంపటి గ్రామానికి చెందిన చంద్రమ్మలను దేశ్ ముక్ నానా ఇబ్బందులకు గురి చేసినాడు. ఈ దేశ్ ముక్ కొడుకు బాబు రెడ్డి తన కంట్లో పడిన ఏ స్త్రీని వదిలిపెట్టలేదు. ఎందరో స్త్రీలను మానభంగాలకు గురిచేశాడు. ఈ బాపురెడ్డి లాంటి దొరలు వారి దాపదారులు హైదరాబాద్ సంస్థాన ప్రజలను హింసలకు గురి చేసినారు. వరంగల్లోని ఖిలా వరంగల్ లో రజాకార్ల నాయకుడు లకిడి మాస్టర్ నాయకత్వంలో రజాకార్లు చేస్తున్న దౌర్జన్యానికి ఎదురు నిలిచిన బత్తిని మొగిలయ్య పై సాయుధ రజాకార్ల దాడి చేయగా ఒంటరిగా పోరాడి అమరుడైనాడు. 1946 లో ఆయన హత్యకు ప్రతీకారంగా వరంగల్ నగరంలోని చైతన్యవంతులైన యువకులు ఇటికాల మధుసూదన్ రావు నాయకత్వంలో చెరుకు కాంతయ్య, భూపతి కృష్ణమూర్తి, మాచర్ల లింగయ్య, ఆరెల్లి బుచ్చయ్య, ఆడలా సత్యనారాయణ మొదలగువారు రజాకారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. జలియన్వాలా బాగ్ లాంటి దంతాలు తెలంగాణ ప్రాంతంలో అనేకం జరిగినవి. పరకాల, బైరాన్ పల్లి గ్రామాలలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా సాయుధ పోలీసులు, రజాకార్లు ప్రవేశించి నిరాయుధులైన ప్రజలపై తుపాకీ కాల్పులు జరిపి సుమారు 100 మందిని పొట్టన పెట్టుకున్నారు. చౌటపల్లి లో 14 మంది అమాయక యువకులను కమ్యూనిస్టులని కట్టేసి కాల్చి చంపినారు. ఇలాంటి ఉదంతాలు హైదరాబాద్ సంస్థానంలో కోకొల్లలు. 1947 జులై 4 దొడ్డి కొమురయ్య త్యాగఫలం జనగామ తాలూకా దేవరుప్పులలోని కడవెండి కి చెందిన 18 ఏళ్ల యువకుడు దొడ్డి కొమరయ్య వీర మరణం చరిత్రగా నిలిచింది. రజాకార్లు పెరమరెడ్డి మోహన్ రెడ్డిని చంపాలని నిర్ణయించుకుని ఇళ్లపై రాళ్లు వేశారు. మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కర్రలతో నాలువేస్తున్న స్థలం వద్దకు బయలుదేరారు. ఆ దాడి వార్త ఊరంతా విస్తరించింది. ఇంట్లో భోజనం చేస్తున్నా దొడ్డి కొమరయ్య వెంటనే బయలుదేరి ఊరేగింపులో చేరారు. రజాకార్లు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందారు. ఆయన మరణం ఎంతో మందిని కలిచింది. ప్రస్తుత పరిస్థితి కడవెండిలో దొడ్డి కొమరయ్యకు సంబంధించి స్థూపం ఉంది. దేవురుకులలోను పదిమంది పేర్లతోనూ స్తూపం ఏర్పాటు చేశారు. 1947 సెప్టెంబర్ 2 పోరాటయోధుల గుర్తు అమర ద్వామం పరకాల లోని విశాల మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి వేలాదిగా వివిధ గ్రామాల ప్రజలు చేరుకున్నారు. ఆ ప్రజలను చూసిన అప్పటి తాసిల్దార్ (ఎమ్మార్వో) నిజాం సిపాయిలకు ఖజానా కొల్లగొట్టడానికి వస్తున్నారనే సమాచారం అందించారు. దాంతో అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ జియా ఉల్లా కాల్పులు జరపడంతో క్షణాల్లో ఆ ప్రాంతం మరు భూమిగా మారింది. ఈ సంఘటనలో ఒకే చోట 13 మంది పోరాటయోధులు మృతి చెందారు. అమరుల జ్ఞాపకార్థం అక్కడ అమర ధామాన్ని మాజీ కేంద్రమంత్రి సిహెచ్ విద్యాసాగర్ రావు ఏర్పాటు చేశారు. దీనిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి అమరధామం పక్కనే పిల్లల పార్కు ఉంటుంది. దీనిని అభివృద్ధి చేయాలి. 1947 సెప్టెంబర్ 12 చెట్టుకు కట్టేసి ముగ్గురిని కాల్చి చంపారు. భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, లక్ష్మీపురం, రంగాపురం గ్రామాలకు చెందిన పోలీస్ పటేల్ అమరుద్దీన్ ఆగడాలను భరించ లేని రంగాపురానికి చెందిన సూర్యని సీతారామారావు, వల్లూరి బుచ్చి రామారావు, పైడిపల్లి గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి కలిసి అమరుద్దీన్ ను హత్య చేశారు. దానికి ప్రతీకారంగా రజాకారులు ఆ ఊరిపై దాడి చేశారు. ఆ ముగ్గురి ఆచూకీ చెప్పాలంటూ ప్రజలను చిత్రవధ చేశారు. ఎదురు తిరిగిన వర్దిల్లు వీరయ్య, ఆకుతోట మల్లయ్య, ఎండి రాజ్ మహమ్మద్ ను చెట్టుకు కట్టేసి తుపాకితో కాల్చి చంపారు. ఇప్పటికీ మీరు పేర్లు పరకాలలో నిర్మించిన అమరధామం శిలాఫలకంలో ఉన్నాయి. ఆ గ్రామాల వారి ఆనవాళ్లు ఆనాటి గుర్తులు ఏమీ లేవు. 1948 జనవరి 5 దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఒక్కటై బయ్యారం మండల ప్రజలు పోరాటం చేశారు. బండ్లకుంట ప్రాంతంలో నిజాం రాక్షస నూకల తుపాకీ గుండ్లకు బయ్యారం, బండ్లకుంట, కట్టుగూడెం, జిగ్న తండా, బాలాజీ పేటకు చెందిన 20 మంది బలయ్యారు. ఒకే చితిపై వారిని దహనం చేశారు. అమృత్వానికి ప్రత్యేకగా బయ్యారంలో 1969 ఏప్రిల్ 1న వారి పేర్లతో తెలంగాణలోనే తొలి అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరుకుంది. బయ్యారంలో స్మృతి వనం ఏర్పాటు చేసి వారి పేర్లతో రాతి స్తూపం ఏర్పాటు చేసేందుకు పాలకులు, దాతలు ముందుకు రావాలి. 1948 మార్చి 15 సామూహిక దహనం చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కొంకపాక, చౌటపల్లి గ్రామాల్లో రజాకారులు చేసిన హత్యోదంతం నేటికీ మర్చిపోని ఘటన. కొంకపాక గ్రామంలో 15 మంది పక్కనే ఉన్న చౌటుపల్లి గ్రామంలో 32 మందిని దారుణంగా కత్తులతో పొడిచి చంపారు. మృతదేహాలను ఒకచోట వేసి గుర్రాలతో తొక్కించి సామూహిక దహనం చేశారు. కొంకపాక గ్రామంలో శాతని రంగయ్య, అల్వార్ తిరుపతయ్య, రాయబారి లక్ష్మీపతి, పిల్లమర్రి వెంకటేశం, జంగా శంకరయ్య, బోయినపల్లి ఎల్లయ్య, వెంకట్రామయ్య, పాకాల రామయ్య, ఎర్రం శెట్టి మల్లయ్య, రాచూరి దూడయ్య లు అమరులయ్యారు. కొంకపాకలో అమరుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది స్థానికులు నివాళులు అర్పిస్తున్నారు. చౌటపల్లి లో ఇంకా నిర్మించలేదు. ఈ రెండు గ్రామాల్లో పోరాట యోధుల సుందరకార్థం స్మృతి వనం ఏర్పాటు చేయాలి. వారి పేర్లతో ప్రాక్టీస్ స్తూపం ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలి. 1948 సెప్టెంబర్ 2 నిచివేత ఉన్నచోట ఉద్యమం గుర్తుకొస్తుందని చెప్పడానికి పెరుమాండ్ల సంకీస గ్రామం ఉదాహరణ ప్రజలను చైతన్యపరచడంలో స్థానికుడైన తుమ్మ శేషయ్య దళనాయకుడిగా కీలకపాత్ర పోషించేవారు. ఆయన నేతృత్వంలోని దళాలేవి సమీపంలో లేకపోవడంతో రజాకారులు గ్రామాన్ని చుట్టుముట్టి నిరాయుదులైన గ్రామస్తులను నిర్బంధించారు. కొందరు యువకులను సమీపంలోని బందెలదొడ్డి వరకు తీసుకెళ్లి ఒంటి కాలిపై నిలబెట్టి తుపాకులతో కాల్చారు. కొందరు అక్కడికక్కడే మరణించగా మరికొందరు గాయపడ్డారు. వీరిని కూడా అక్కడొక గడ్డివాము పైకి విసిరి నిప్పంటించారు. ఈ ఘటనలో నాడు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 1994 మే 19న ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపం తప్ప ఎలాంటి ఆనవాళ్లు లేవు. 16 మంది అమరవీరుల జ్ఞాపకంగా దాతలు స్పందించి వారి స్మృతి వనం నిర్మించాలి. భవిష్యత్తు తరాలు ఈ యోధులను స్మరించుకుంటారు. డోర్నకల్ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కొమురయ్యతో పాటు ఊరేగింపులో పాల్గొన్న వాలంటీర్లు జంపాల లింగయ్య, వేష పల్లి కొండయ్య, పైళ్ల యాదగిరి, లాల్లమారెడ్డి కొండల్ రెడ్డి పాలకుర్తిలో విసునూరు దేశ్ముక్ కు వ్యతిరేకంగా 1932 నుంచి 1942 వరకు పోరాడి అమరుడైన యువకుడు బందగి ఉమ్మడి జిల్లాలో అడుగడుగునా ఉద్యమ ఆనవాళ్లు.

**కొలనుపాక కుమారస్వామి 996370669 వరంగల్.**

# రైతులు బాధలు పట్టించుకోని ప్రభుత్వం మోసానికి మారుపేరు చంద్రబాబు నాయుడు

**వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు శ్రీ ఆకేపాటీ అమర్ నాథ్ రెడ్డి గారు**




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** కుటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒక సంవత్సరం ఆరు నెలలు పూర్తయింది రైతులు బాధలు పట్టించుకోని ప్రభుత్వం మోసానికి మారుపేరు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యంగా విషయానికి వస్తే రైతు సమస్యలకు ముఖ్యంగా యూరియా కొరత అధికంగా ఉంది వేరుశనగ విత్తనాల పంపిణీలో గతంలో మన ప్రభుత్వం భారీగా పంపిణీ చేశారు ఇప్పుడు ఎప్పుడూ ఇచ్చారు అన్నది రైతులకే తెలియదు.హంద్రీ నీవ జలాలు ఇక్కడ చెరువులకి కనెక్టివిటీ లేకుండా చేసి లైనింగ్ పేరుతో సిమెంట్ కాంక్రీట్ వేసి రైతును పొట్ట కొట్టడం దారుణమని వెల్లడించారు.టమోటా రైతులు నష్టంలో ఉంటే వారి దళారులు ఇంకా మోసం చేసి ఒక్క మొలకలచెరువు మార్కెట్లో సాయంత్రం వేళలు వేసి రైతులకు ఇండైరెక్ట్ గా నష్టం చేయడం అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం, ముఖ్యంగా మామిడి రైతులు దిగుబడి ఉన్న ఊసిగ కారణంగా పంటకు నష్టం రావడం దానికి గాను అధికారులు సరిఅయిన సమయంలో స్పందించి రాజంపేట నియోజకవర్గం మామిడి రైతుల వద్దాం ఇన్సూరెన్స్ కట్టించుకొని వారికి నష్టపరిహారం ఇవ్వలేదు.ఈ నెల 9వ తేదీన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నందు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి గారు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# సిద్ది గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలి

**గాలివీడుగ్రామం ఉత్తర గడ్డ హరిజనవాడ లో కొలువు దీరిన గణనాధుని మండపాన్ని సందర్శించిన శ్రీకాంత్ రెడ్డి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు**



**గాలివీడు సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** సిద్ది గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గాలివీడు మండలం గాలివీడు గ్రామం ఉత్తర గడ్డ హరిజన వాడాలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని శ్రీకాంత్ రెడ్డి సందర్శించి వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి,నాయకులు నిజాముద్దీన్, నాగభూషణ్ నాయుడు, సుధాకర్ రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్ రమణా రెడ్డి, వండాడి హరి,రెడ్డేయ్య, సమీర్,పరశురాం, రెడ్డి కుమార్, ఆంజనేయులు రెడ్డి,గంగాధర్ నాయుడు ,శ్రీనివాసులు, బికె రమణ, సభాపతి, రాజా, హరిప్రసాద్, మనోహర్, వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ సభ

**వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు రాయలసీమ సేవరత్న అవార్డులు అందజేసిన గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా**




**గుంతకల్లు సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బుధవారం పట్టణంలో ని శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్. కే.పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా పాల్గొన్నారు.భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్ర ను పరిచయం చేస్తూ దేశ చరిత్రలో ముస్లిం దేశభక్తుల చరిత్ర లేనిదే దేశ చరిత్ర సంపూర్ణం కాదని భారత దేశ నిర్మాణం కోసం ముస్లిం లు దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో ఎనిమిది లక్షల ముస్లిం సమా జం అసువులు బాసారని ఇక్కడే పుట్టి ఇదే మట్టిలో కలిసి పోయారని పేర్కొన్నారు. పుస్తకం పరిచయం అనంతరం విశేష సేవలు అందించిన వారి కి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో రాయలసీమ సేవరత్న అవార్డులను టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూఖ్ ఖాన్, డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతు, డాక్టర్ మంజూరు,ఎంపీడీవో నాగభూషణం,లాయర్ హేమాద్రి,విక్టరీ ఫౌండేషన్ డాక్టర్ విజయకుమారి,పెరవలి పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, ఎంఆర్పిఎస్ నాయకుడు స్వామిదాస్,వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా,లేబర్ ఆఫీసర్ శివప్రసాద్,మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాము, కసాపురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఓబులేష్, తదితరులకు అవార్డులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వజ్రకరూరు ప్రిన్సిపల్ గంగాధర్, ఎస్కేపి కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ,జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మీప్రసాద్ యాదవ్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లో క్యాంపుల నిర్వహణ

**గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ – ఆధార్ క్యాంపులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**గిరిజన ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** రాయచోటి కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్–ఆధార్ క్యాంపులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాలలో మొబైల్–ఆధార్ క్యాంపులు నిర్వహించ బడతాయని, సంబంధిత మండలాల సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు.ఈ క్యాంపులలో ఆధార్ కార్డు లేని వారు నూతన కార్డు కోసం ఎన్రోల్మెంట్, ఆధార్ కార్డులో మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు .మొబైల్ ఆధార్ క్యాంపును ప్రారంభించిన అనంతరం బొల్లెపల్లి అసిస్టెంట్ అనే పిల్లవాడికి సంబంధించిన ఆధార్ అప్డేట్ చేసి సంబంధిత ఫారంను పిల్లవాడికి జిల్లా కలెక్టర్ అందజేశారు.



## కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయి

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి**



**చిన్నమండెం సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలనుపరిష్కరించాలని తెలిపారు .ప్రభుత్వం అందించే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## వినాయక నిమజ్జనం లో సిఐ శ్రీనివాసులు దౌర్జన్యం

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఎమ్మిగనూరు పట్టణంలో గత నెల 29 వ తేదీన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు అత్యంత అసహనంగా దౌర్జన్యంగా ప్రవర్తించడం జరిగింది . వినాయక విగ్రహాలు ఊరేగింపు గా వస్తుంటే సోమప్ప సర్కిల్లో సీఐ మైకు తీసుకొని బహిరంగంగా "వెధవల్లారా "అని హిందువులను తిట్టడం జరిగింది . అదే రోజు రాత్రి ఒంటిగంట సమయంలో ఫైర్ స్టేషన్ వద్ద ఒకరిని సీఐ విచక్షణా రహితంగా కొట్టడం జరిగింది. అంతేకాకుండా 31వ తేదీన సోగనూరు రోడ్డు ఆంజనేయ స్వామి గుడి వినాయకుడు ప్రతి సంవత్సరం జరిగే ఆనవాయితీగా ఊరేగింపుగా రామస్వామి గుడి వద్దకు రాగా సీఐ తన సిబ్బందితో వచ్చి ఆటో డ్రైవర్ని బూటు కాళ్లతో విచక్షణ రహితంగా తన్ని గాయపరిచారు. సిఐ దౌర్జన్య చర్యలతో హిందువులు తిరగబడాల్సిన పరిస్థితిని కల్పించాడు. సీఐ బూటు కాళ్ళతో తన్నుతూ చేసిన దౌర్జన్యాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తూ ఉంది. సిఐ శ్రీనివాసుల పై జిల్లా ఉన్నతాధికారులు సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉంది. సిఐ ప్రశాంతంగా జరుగుతున్న ఊరేగింపులో అసహనానికి లోనై దౌర్జన్యం చేయడం జరిగింది. ఈ సంఘటనల్లో బాధపడిన హిందువులకి విశ్వహిందూ పరిషత్ సంఘీభావం తెలుపుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సీఐ పై చర్యలు తీసుకోవాలని కోరుతుంది

## బాధిత కుటుంబానికి అండగా ఆర్థిక సాయం అందించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు...




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** నిన్నటి రోజున గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం దిబ్బసాని పల్లి గ్రామం నందు మజ్జిగ లక్ష్మీదేవి గారి ఇల్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి పూర్తిగా కాలిపోవడం జరిగింది,ఈ విషయాన్ని తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ.గుమ్మనూరు జయరాం గారి తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారు దిబ్బసానిపల్లి గ్రామానికి వెళ్లి బాధిత మహిళ అయిన మజ్జిగ లక్ష్మీదేవి గారిని పరామర్శించి 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని అలాగే పార్టీ తరపున చేయవలసిన సహాయం కూడా ఖచ్చితంగా దగ్గరుండి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## నివాళులర్పించిన కూటమి నాయకులు



**ప్రజాజ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన దళితుల కుటుంబానికి చెందిన గుడిసె లక్ష్మీదేవి బందెల దావీదు అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న కూటమి నాయకులు బుధవారం రెండు మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో ఎలా మరణించారని వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబాలకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బి శ్రీనివాసులురెడ్డి,కత్తిరిమల ప్రభాకర్ చౌదరి,గౌస్ పీరా,బి మోహన్ కృష్ణ, రవి,జనసేన పార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, షేక్షావలి, వడ్డే రాము,రామాంజనేయులు, నాగేంద్ర,సురేష్, తదితరులు నివాళులర్పించారు

## రాయల్ లెనిన్ హౌస్ ను సందర్శించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణానికి చెందిన జనసేన నాయకుడు జమీర్ ఇటీవల నూతన రాయల్ లెనిన్ హౌస్ బట్టల దుకాణాన్ని ప్రారంభించడం జరిగింది, ప్రారంభించిన రోజు కొన్ని పార్టీ నియోజకవర్గ అభివృద్ధి సమస్యల గురించి పార్టీ కార్యాలయం నుంచి సమావేశం ఏర్పాటు చేయాలని పార్టీ ఆదేశించారు ఆరోజు అమ్మవారి కారణాలు రాలేకపోయాను అందులో భాగంగానే బుధవారం లెనిన్ హౌస్ సందర్శించి బట్టల గురించి అడిగి తెలుసుకుని ఇలాంటి షాపులు మరెన్నో ప్రారంభించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ బి శ్రీనివాసులు రెడ్డి మండల కన్వీనర్ సురేష్ పల్లె శ్రీనివాసులు రఘునాథరెడ్డి కుమార్ జనసేన పార్టీ నాయకులు కత్తిరిమల సుబ్బు జమీర్ ఖాజా లాలు జగదీష్ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైల్వే ఎస్పి రాహుల్ మీనా చేతుల మీదుగా రాయలసీమ సేవరత్న పురస్కారం అవార్డు అందుకున్న కెఎల్. స్వామి దాస్ మాదిగ



**గుంతకల్లు సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బుధవారం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే ఎల్ స్వామి దాస్ మాదిగ కి రాయలసీమ సేవ రత్న పురస్కారం అవార్డు ను గుంతకల్లు ఎస్ కే పి డిగ్రీ కళాశాల నందు గుంతకల్లు రైల్వే ఎస్ పి రాహుల్ మీనా ఐపీఎస్ అధికారి చేతులు మీదుగా రాయలసీమ సేవా రత్న పురస్కారం అవార్డు ను అందుకోవడం జరిగింది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతంలో దళితుల పట్ల అణగారిన వర్గాల అభివృద్ధికై సామాజిక న్యాయం పట్ల అలుపెరుగని పోరాటం సాగి స్తున్న నాయకులు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న వారికి సామాజిక న్యాయం పట్ల సమాజంలో విశిష్ట సేవలు అందించిన నాయకులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాయలసీమ సేవా రత్న పురస్కారం అవార్డుతో సత్కరించడం జరిగిందని హరి ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ మరియు తెలుగు సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ వేదిక పుస్తకమును ఈ సభా వేదిక నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ సభలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, గుంతకల్లు కేబీ హాస్పిటల్ డాక్టర్ మంజూర్, గుంతకల్లు మండలం ఎంపీడీవో నాగ భూషణం, సర్పంచ్ జాతీయ అవార్డు గ్రహీత మోనాలిసా వజ్రకరూర్, దళిత హక్కుల వ్యవస్థాపక అధ్యక్షుడు మడకశిర ఎమ్మార్ హనుమంతు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సుధాకర్ (పెరవలి), అనంతపురం కెనరా బ్యాంక్ మేనేజర్ గురుమూర్తి, విక్టరీ ఫౌండేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ విజయ కుమారి, గుంతకల్లు మండల ఎంపీడీవో అధికారి నాగభూషణం, పోలీస్ డిపార్ట్మెంట్ తమ సేవ అవార్డు గ్రహీత ఓబులేష్, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు వజ్రకరూరు బెంజిమెన్, ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల అధ్యక్షులు చిన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, సీనియర్ నాయకులు బాబురావు మాదిగ, వీరాంజనేయులు మాదిగ, రాంబాబు మాదిగ, గోవిందు మాదిగ, జన విజ్ఞాన వేదిక యూత్ నాయకులు లక్ష్మీ ప్రసాద్ యాదవ్, ప్రకాష్ మంజునాథ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రం మరియు ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో యూరియా స్టాక్ పై తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్







**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** చిన్న ముక్క పల్లి-2 లోని రైతు సేవ కేంద్రం మరియు రాయచోటి లోని ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో అందుబాటులో ఉన్న యూరియాస్ టాక్ పై బుధవారం ఉదయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మిక తనిఖీ చేశారు. చెన్న ముక్క పల్లి -2 లోని రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ నిలువచేసిన యూరియా స్టాక్ ను పరిశీలించి వ్యవసాయ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్ తో కలిసి రాయచోటి లోని జాఫర్ సాబ్ ఫర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీ చేసి ఆ షాపు యాజమాన్యం నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం దిగువ అబ్బవరం గ్రామంలో జరుగుతున్న స్వామిత్ర సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి మండల సర్వేయర్ కు మరియు పంచాయతీ సెక్రెటరీ తగు సూచనలు జారీ చేశారు.

# పేదలు, బలహీన,బడుగు వర్గాలకు, పెద్దపీట వేసింది జగన్ ప్రభుత్వమే

**పెమ్మాడపల్లె గ్రామం గరుగుపల్లెలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి**

**ప్రజలు వై,ఎస్ఆర్ సిపి కార్యకర్తలతో మమేకం**


**పేరు, పేరునా ఆప్యాయంగా ఆత్మీయ అనురాగాలతో పలకరిస్తూ 3 గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**





**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** పేదలు, బలహీన,బడుగు వర్గాలకు, పెద్దపీట వేసింది జగన్ ప్రభుత్వమేనని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి మండలం పెమ్మాడపల్లె గ్రామంలోని గరుగుపల్లె లో శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ప్రజలు వై,ఎస్ఆర్ సిపి కార్యకర్తలతో ఆయన మమేకమయ్యారు. అందరినీ పేరు, పేరునా ఆప్యాయంగా. .ఆత్మీయ అనురాగాలతో పలకరించారు. ఈ సందర్భంగా గరుగుపల్లె వాసులు శ్రీకాంత్ రెడ్డి తో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందేవని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చెప్పిన మేరకు సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులతో కరవు పరిస్థితులు నెలకొన్నాయని, ఎటువంటి పంటల నష్టపరిహారం, ఇన్ ఫుట్ సబ్సిడీ లు అందడం లేదని వారు ఆవేదనగా చెప్పారు. ఈ ప్రభుత్వంలో తొలిఏడాది రైతు భరోసా డబ్బులు కూడా అందివ్వలేదని రైతులు వాపోయారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మా ఊరికి జరిగిన అభివృద్ధిని మేము మరచి పోలేం గరుగుపల్లె ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తమ ప్రాంతానికి విశేష అభివృద్ధి జరిగింది అంటూ గరుగుపల్లె గ్రామస్తులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట కృతజ్ఞతలు తెలిపారు. మీ నాయకత్వంలో మా ఊరికి జరిగిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది. ఆ మేలు మాకు మర్చిపోలేనిదని వారు అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో గరుగుపల్లెకు 380 పక్కా గృహాలు మంజూరు, గ్రామ రహదారుల అభివృద్ధి, విలేజ్ క్లినిక్ నిర్మాణం, ఆలయం నిర్మాణం, ప్రాథమికోన్నత పాఠశాలని పదవ తరగతి వరకు ఉన్నత పాఠశాల గా అప్‌గ్రేడ్ చేయడం, చెరువుకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు అందించడంలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాలను గ్రామస్తులు గుర్తు చేశారు. శ్రీకాంత్ రెడ్డి కి ఘన స్వాగతం... గరుగుపల్లె కు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి ఎంపిపి పల్లపు రాజమ్మ, వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్ ల ఆధ్వర్యంలో ఆ ప్రాంత ప్రజలు, యువత వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతాలు పలికారు. వినాయక చవితి మహోత్స వాలు భక్తి, శాంతి, ఐక్యతకు ప్రతీక..దగరుగుపల్లె లో ఏర్పాటైన 3 వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి వినాయక చవితి మహోత్స వాలు భక్తి, శాంతి, ఐక్యతకు ప్రతీక అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు .గరుగుపల్లె లో ఏర్పాటైన 3 వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. వినాయకుడి దీవెనలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలు, సురేంద్ర, ప్రసాద్, దేవేంద్ర, రమణ, సుబ్బారాయుడు, రాజు, బసవరాజు, గంగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాల జయప్రదం పై విరాళాల సేకరణ



**బద్వేల్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8 ,9 ,10 తేదీలలో కడప నగరంలో జరిగే (ఎ ఐ ఏ డబ్ల్యు యు) జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం కొరకు పట్టణంలో విరాళాల సేకరణ (మాస్ క్యాంపెయిన్) ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వ్య,,కా,,స,, జిల్లా నాయకులు కె. శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 8,9,10 తేదీలలో మొట్టమొదటిసారిగా అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు హరిత హోటల్ నందు జరగనున్న నేపథ్యంలో 8వ తేదీ భారీ కార్మిక, కర్షక, రైతు ప్రదర్శన- బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కేరళ ప్రభుత్వ చైర్ పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, పశ్చిమ బెంగాల్ త్రిపుర రాష్ట్రాల మాజీ మంత్రులు హాజరవుతున్నారని, ఈ కౌన్సిల్ సమావేశాలలో ప్రతినిధులుగా కేరళ పశ్చిమబెంగాల్, త్రిపుర, రాజస్థాన్ తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్న తరుణంలో కౌన్సిల్ సమావేశాల జయప్రదం కొరకు పట్టణంలోని వ్యాపారులు, శ్రామికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు విరివిగా విరాళాలు అందించి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. నేడు దేశంలో 100కి 68 మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారి ప్రధాన వృత్తి వ్యవసాయం మరియు పాడి పరిశ్రమని, వ్యవసాయం లాభదాయకంగా లేదని, పాడి పరిశ్రమ మూతపడిందని పాలక ప్రభుత్వాలు వాటిని ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరిస్తూ రాష్ట్రంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి పాలక ప్రభుత్వాలు అభివృద్ధి పేరిట గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్య,,కా,,స,, పట్టణ నాయకులు ముడియం చిన్ని, పి.సి.కొండయ్య,సి.సుబ్బారాయుడు,జి.సుబ్బారాయుడు,పి.మోక్షమ్మ, శివ, బాబు, బాలమ్మ, ప్రసాద్, మస్తాన్ బీ, బాలస్వామి,చార్లీ, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో స్త్రీశక్తి విజయోత్సవ సభ



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** కడప నగరంలోని అక్కాయపల్లి వద్ద ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" లో భాగంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, సాధికారత కోసం ప్రారంభించిన స్త్రీశక్తి పథకం కడపలో విజయవంతంగా అమలవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం వలన కుటుంబ ఆర్థిక భారం తగ్గిందని, ఇది నిజమైన స్త్రీ సాధికారతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి మండిపల్లి

**అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన మంత్రివర్యులు**



**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గంలోనే కొంతమంది అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారుఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..ద

## పత్తివాండ్లపల్లె రైతుల పంటలను కోతుల బెడద నుంచి కాపాడాలి

**రెవిన్యూ, అటవీ శాఖ యంత్రాంగం స్పందించి తక్షణ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి**

**రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్**



**సుండుపల్లె సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా,టి.సుండుపల్లె మండలం, పత్తి వాండ్ల పల్లె రైతుల పంటలను కోతుల బెడద నుంచి కాపాడాలని, రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు తక్షణం స్పందించి తక్షణ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన వంకాయ పంటను, వేరుశెనగ తదితర పంటలను కోతులు పీకేసి నష్టం కలుగజేస్తూన్నాయి రైతులు లబోదిబో అంటున్నారని ఆయన తెలిపారు. పత్తివాండ్లపల్లె సమీపంలో మామిడి తోటల లందు సుమారు 50 కోతుల గుంపు నివాసం ఏర్పాటు చేసుకొని రైతులకు చుక్కలు చూపిస్తున్నాయని, పంటలను కోతుల బారినుండి కాపాడుకోలేక పోతున్నారని, తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకొని రైతులకు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రూ.27.00 లక్షల రూపాయల నిధులతో సుండుపల్లి రోడ్డు నుండి ఇ. నారాయణ ఇంటి వరకు సి సి రోడ్డు పనికి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి గారు



**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో రాజులకాలనీ నందు గల సుండుపల్లి రోడ్డు నుండి ఇ. నారాయణ ఇంటి వరకు రూ.27 లక్షల రూపాయల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న వినాయకుని విగ్రహం దగ్గర భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేసి నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## దేవుడు ఆశీస్సులు లభించాలంటే 41 రోజులు దీక్ష చేయాలి



**ఒంటిమిట్ట ఆగస్టు3** దేవుడి ఆశీస్సులు కలగాలంటే 41 రోజులు భక్తిశ్రద్ధలతో దీక్ష చేసి శివుడిని దర్శించుకోవాలని కడప అన్నమయ్య జిల్లా భజన కళాకారుల సంఘం అధ్యక్షుడు సాంబశివ పేర్కొన్నారు బుధవారం ఆయన విద్యానగర్ కాలనీలో మాట్లాడుతూ శివుడిని ప్రతి ప్రతిరోజు క్రమం తప్పకుండా దైవచింతన భక్తి భావంతో పూజలు చేస్తామన్నారు శివమాల ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని ఇరుముడిని నెత్తిన పెట్టుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలియజేశారు ఎంతో మంది కళాకారులు ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయంలో తాళాల భజన చేయడం జరుగుతుందన్నారు

# బొప్పాయి ధర ఐదు రూపాయలకు తగ్గించిన సెట్లు పైన, దళారులపైన కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల డిమాండ్





**రైల్వే కోడూరు సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా. రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులకు కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయల ధర కాకుండా,5 రూపాయలు చేసిన సెట్లు పైన దళారుల పైన, తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గం సమితి తరపున ఆర్టికల్చరీ కార్యాలయం దగ్గర నిరసన తెలిపి హెచ్ ఓ భాస్కర్ గారికి బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వినత పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఅన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎం మహేష్ గారుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్లి రంగారెడ్డి గారు హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూర్తి గారు, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి గారు. అనంతరాజుపేట పంచాయితీ ఆర్టికల్చర్ కాలేజీలో రైతులతో దళారులతో చెట్లు తో సమావేశమై.5 తేదీ వరకు తొమ్మిది రూపాయలు,6 తేదీ నుండి పది రూపాయలు, కనీస ధర అమలు చేయాలని నిర్ణయించి ఆదేశించారు. కొద్ది రోజులు తొమ్మిది రూపాయలు అమలు చేశారని, తిరిగి, ఎనిమిది రూపాయలు నుండి ఏడు రూపాయలు, తగ్గించడం జరిగింది.మళ్లీ కలెక్టర్ ఆదేశాల మేరకు తొమ్మిది రూపాయలు అమలు చేశారని, తిరిగి 28 తేదీన 8 రూపాయల కు తగ్గించారని, శుక్రవారం నుండి ఒకేసారి, సెట్లు దళారులు కలిసి కుమ్మక్కై ఐదు రూపాయలకు తగ్గించారని, ఇది చాలా దుర్మార్గమైన విషయమని, ఇంత ఘోరం మైన ధర ఎప్పుడు ఎక్కడ లేదని ఆందోళన వ్యక్తం చేశారుపది రూపాయల అమలు చేయాలని నిర్ణయాన్ని జిల్లా కలెక్టరు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు.ఆర్టికల్చర్ అధికారులు రికార్డులు కొద్ది రోజులుగేట్లు పెట్టి, క్రాస్ చెక్కు చేస్తామన్న నిర్ణయాన్ని, అధికారులు ఎందుకు అమలు చేయలేదన్నారు. దళారుల పైన ఎటువంటి నియంత్రణ లేదన్నారు. కలెక్టర్ నిర్ణయాన్ని అమలు చేయని, దళారుల పైన, ఎందుకు కేసులను నమోదు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నిర్ణయాన్ని ధిక్కరించిన సెట్లు దళారులపై తక్షణము చర్యలు తీసుకొని కేసులు పెట్టాలని అన్నారు దళారుల వ్యవస్థను రద్దు చేయాలని, లైసెన్సు విధానాన్ని, అమలు చేయాలని, రైతులను మోసం చేస్తున్న 100 కేజీల సూటు, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టానికి కనీస ధర, బొప్పాయి రైతులకు 17 రూపాయలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైల్వే కోడూరు సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. నియోజకవర్గ సహాయ కార్యదర్శి పండుగోల మణి. ఏ ఐ టి యు సి జిల్లా జిల్లా అధ్యక్షులు ఎం గంగాధర్. ఏపీ ఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం మురళి. వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య. సిపిఐ పార్టీ రైల్వే కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్ .వ్యవసాయ కార్మిక సంఘం ఓబులవారిపల్లి అధ్యక్ష కార్యదర్శులు కటారి గోపాల్. వెంకటరమణ. తదితరులు పాల్గొనడం జరిగినది.

# మరణించిన,పదవి విరమణ పొందిన అఫ్కాస్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ న భ్యులకు నికల్పిచాలి



**గుంతకల్లు సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు గా పనిచేస్తు మరణించిన, పదవి విరమణ పొందిన అఫ్కాస్ పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు పని కల్పించాలని సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ పనులు చేయుటకొరకు 30 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ ద్వారా కార్మికులను వీధిలోకి తీసుకోవడం జరిగింది. వారికి నెలసరి జీతం రూ 600 ఇవ్వడం ఉండేది,ఆనాటి నుంచి ఈనాటి వరకు మున్సిపాలిటీ కార్మికులు పట్టణ ప్రజల మల మూత్రాలు శుభ్రపరుస్తూ, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వస్తున్నారు. కాలక్రమేణా ఆప్కాస్ విధానం రావడంతో జరిగింది.2022లో ఆరు మంది ఆప్కాస్ పారిశుద్ధ కార్మికులు పదవి విరమణ పొందారు.అప్పటి కమిషనర్ మల్లికార్జున వారి వారసులను విధుల్లోకి తీసుకోవడం జరిగింది.ఎటువంటి కండిషన్ లేకోకుండా కేవలం కుటుంబ సభ్యులని తీసుకోవడం జరిగింది.5 మంది పారిశుద్ధ కార్మికులు మరణించ దం,8 మంది కార్మికులు పదవి విరమణ పొందారు.మొత్తం 13 మంది పారిశుద్ధ కార్మికుల కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని గత రెండు సంవత్సరాల నుండి గత కమిషనర్ను కోరడం జరిగింది. మిమ్మలను పదమూడుసార్లు వారి కుటుంబ సభ్యులను విధులలోకి తీసుకోమని కోరగా కమిషనర్ అనేక నిబంధనలు పెడుతున్నారు.13 మంది కార్మికులలో కొంతమంది కార్మికుల కు కౌన్సిల్ అనుమ తి పొందివుంది.గుత్తి, తాడిపత్రి, అనంతపురం, ధర్మవరం,ఆదోని మున్సిపాలి టీలలో వారి వారసులను విధులలోకి తీసుకున్నారు. ప్రత్యేకంగా హిందూపూర్ మున్సిపాలిటీలో 11 మంది పారిశుద్ధ కార్మికుల వారసులని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. గుంతకల్లో కూడా గతంలో 6 మంది మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల వారసులను విధు ల్లోకి తీసుకున్నారు.ఇన్ని చోట్ల వారసులను విధుల్లోకి తీసు కుంటుంటే మీరు మాత్రం అనేక సాకులు చెప్తున్నారు. అందులకు సంఘాలు ఉద్య మాల బాట పట్టడానికి శ్రీకారం చుట్టారు.అదేవిధంగా మున్సి పల్ పారిశుద్ధ పర్మనెంట్ కార్మికులు రిటైర్డ్ అవుతు న్నారు. వారి బీట్లు ఉన్నవారికి పనిబారమయింది, మరణిం చిన వారు కారుణ్య నియామ కం కింద మూడు,నాలుగు సంవత్సరాలు గా భర్తీ చేయడం లేదు. అది కూడా ఉన్న పారిశుద్ధ కార్మికులకు పని భారం పెరిగింది.ఒక పక్కన పట్టణం విస్తరింపబ డినది ఈ కారణాలు చేత ఉన్నవారికి పని భారం పెరుగు తుంది కాబట్టి పట్టణ విస్తీర్ణ, పదవీ విరమణ దృష్టిలో ఉంచుకొని కార్మిక సంఖ్యను పెంచాలని కోరుతున్నాం.ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయడ జరుగుతుంది అని తెలుపుతున్నాం. పట్టణ ప్రజలకు అసౌకర్యం కలిగితే మున్సిపల్ పారిశుద్ధ కార్మికు లు బాధితులు కారు వెంటనే సమస్య పరిష్కరిస్తారని గుంతకల్లు మునిసిపాలు పారిశుద్ధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ,సీఐటీయూ కోరారు.

# 1500 ఏళ్లుగా ప్రవక్త జన్మదినాన్ని యావత్ ప్రపంచం ఘనంగా జరుపుకుంటుంది.



**సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరులో 40 ఏళ్లుగా మిలాద్ ఉన్ నబీ శాంతియుత ర్యాలీ జరుగుతుంది. ప్రభుత్వం తరపున వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తున్నాం. షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు. శుక్రవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని నెల్లూరులో జరగబోవు శాంతియుత ర్యాలీపై నెల్లూరు నగరంలోని కోటమిట్టలోని గల యూసుఫియా మసీదు నందు మత పెద్దలతో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమీక్షించారు. కార్యక్రమం నిర్వహించేందుకు కావలసిన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాయ సహకారాలు అధికారులతో మాట్లాడి సమన్వయం చేశారు. అలాగే వారికి కావాల్సిన ఇతర సౌకర్యాల కోసం వ్యక్తిగతంగా సహాయం చేశారు. సమీక్ష అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత 1500 ఏళ్లగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచం దీనిని పండుగలు జరుపుకుంటున్నారని అన్నారు. ప్రవక్త జీవితం శాంతి, కారుణ్యం, దానం, సమానత్వం, సమాజంలో మార్పు తోనే సాగిందని అన్నారు. నెల్లూరులో 40 ఏళ్ల నుంచి ఈ పర్వదినాన శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తారని, శాంతి ర్యాలీలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎవరి పండుగలు వచ్చినా ఒకరిని ఒకరం ప్రోత్సహించుకోవాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహనం ఓపికతో ఉండాలని కోరారు. అందరికీ భోజన, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని, ప్రభుత్వం తరపున అలాగే మా వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. మంత్రి పొంగూరు నారాయణ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, నన్నే సాహెబ్, రియాజ్, హయాత్ భాష, ఖలీల్, జాఫర్ మొహిద్దీన్, కాలేశా, ఇక్బాల్, ఉస్మాన్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)



నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధికారులతో కలిసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అతి త్వరలో సౌత్ మోపూరు గ్రామంలో ఉన్న రెండు స్మశాన వాటికల అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు శంకుస్థాపన చేస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం రెండు రెండూ కళ్ళులా సాగుతున్నాయి. సంవత్సర కాలంలో ఇంత మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడండి. పై కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ల పముజుల ప్రదీప్, నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య, నీటి సంఘం అధ్యక్షుడు తుళ్లూరు రామయ్య, టిడిపి నాయకులు అన్నం సుధాకర్ గౌడ్, నరసయ్య, బట్టా కార్తీక్, గుంజి రవి, సాగేపల్లి విజయభరత్, రాపూరు రవి కుమార్, పెళ్లూరు రవీంద్ర, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు మధు, పముజుల వెంకటేశ్వర్లు, శివయ్య, సీనయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆహారం ఆరోగ్యానికి రక్షణ కవచం

**జిల్లా కలెక్టర్**



**బాపట్ల సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండల కేంద్రం, జిల్లా కేంద్రంలో ప్రకృతి ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పురుగుమందుల అవశేషాలు లేని ధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, నూనెలు వంటి ఉత్పత్తులు మాత్రమే విక్రయించాలన్నారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన రైతుల నుండి ఉత్పత్తులు సేకరించాలని చెప్పారు.ప్రకృతి ఆహార వినియోగం ద్వారా క్యాన్సర్, మధుమేహం వంటి అనారోగ్యాల నుండి రక్షణ పొందవచ్చని కలెక్టర్ వివరించారు.జిల్లాలో 174 గ్రామాల్లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని, మరిన్ని 273 గ్రామాల్లో విస్తరించే ప్రణాళిక ఉందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ ప్రచురించిన మార్గదర్శక పుస్తకాలు కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖాధికారులు, డి.ఆర్.డి.ఏ అధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు మరియు టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు ఈరోజు నెల్లూరు రూరల్ నియోజకవర్గం 33వ డివిజన్ నందు సమస్య మీది పరిష్కరించే బాధ్యత నాది అనే వినూతన కార్యక్రమం... 1వ రోజు... డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు మరియు డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పనులు పథకాలు, వారికి వివరించి ఏవైనా సమస్యలు ప్రజలు చెప్తే వాటిని పరిష్కరించే విధంగా ముందుకు పోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు మండల ఈశ్వరయ్య గారు, మరియు జిల్లా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ గారు, మరియు క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచల నాయుడు గారు, మరియు టిడిపి నాయకులు, డివిజన్ యూనిట్ ఇన్చార్జీలు, కో యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జీలు,కో బూత్ ఇన్చార్జిలు, మహిళ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధికి అడ్డా గా ఒంటిమిట్టను మారుద్దాం

**రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం**

**నాయకులు అధికారులు కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలి**

**శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని త్వరిత గతిన పూర్తి చేస్తాం**

**ఒంటిమిట్ట చెరువుకు జలకళ తీసుకువస్తాం**

**రామయ్య సన్నిధిని దేశం గుర్తించేలా చేస్తాం**

**గ్రామ గ్రామాన సమస్యలు అలాగే ఉన్నాయి**




**రాజంపేట సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** గత ప్రభుత్వం నాయకుల అభివృద్ధి తప్ప మండల అభివృద్ధి చేయలేరు అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.ఒంటిమిట్ట మండల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమీకరిస్తాం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలుప్రభుత్వ భూముల ఆక్రమణలపై దృష్టి సారించాం అతి త్వరలోనే ఆక్రమణలు కూడా తొలగిస్తాం ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం రాజకీయాలకతీతంగా అభివృద్ధికి అందరూ కలిసి రావాలి పవిత్ర క్షేత్రంలో అభివృద్ధితో ముందుకు వెళ్దాం నాయకులు కూడా అధికారులతో కలిసి అభివృద్ధిపై చర్యలు చేపట్టాలి ప్రభుత్వం ఒంటిమిట్ట అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉంది ప్రజలు కూడా జడ్పిటిసి ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేశారు ప్రజల ఓటు వృధా కాకుండా వారికి అన్ని విధాల అభివృద్ధి పలాలు అందిస్తాం గ్రామాలలో రహదారి, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలో సమస్యలు లేకుండా కృషి చేయాలి ఒంటిమిట్ట సర్వసభ్య సమావేశంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

# పొదలకూరు ప్రాంత అభివృద్ధి టీడీపీ హయాంలోనే

వైసీపీ పాలనలో లెక్కకు మించి అరాచకాలు
కూటమి ప్రభుత్వ పాలనతో ప్రజలకు మంచి రోజులు
204 రోజులు అజ్ఞాతంతో రికార్డు సృష్టించిన పెద్దమనిషికి డబుల్ డాక్టరేట్ ఇవ్వాల్సిందే
ఆయన చీమకు కూడా ద్రోహం చేయరంట...నిజమే..ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు మాత్రమే చేస్తాడు
రాజకీయంగా నేను మొదట పొందిన పదవి పీఏసీఎస్ అధ్యక్ష పీఠమే
మస్తాన్ బాబుతో పాటు పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నా
పొదలకూరు పీఏపీఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
పీఏసీఎస్ అధ్యక్షుడిగా తలచీరు మస్తాన్ బాబు, డైరెక్టర్లుగా కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, గంటా మల్లికార్జున యాదవ్ బాధ్యతల స్వీకరణ
పాలకవర్గానికి ఎమ్మెల్యే సోమిరెడ్డితో పాటు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, జనసేన నియోకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ పరిశీలకులు దావా పెంచలరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య, మనుబోలు పీఏసీఎస్ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, టీపీ గూడూరు పీఏసీఎస్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి తదితరుల అభినందన



### మొదట ఆర్టీసీ బస్టాండ్ నుంచి పీఏసీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

**సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** గతంలో నెల్లూరు జిల్లా రాజకీయాలు ఎంతో హుందాగా జరిగేవి,మా శ్రీనివాసమహాల్ ను అప్పట్లో ఏసీ సుబ్బారెడ్డి, బెజవాడ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.1968లోనే మా తండ్రి అల్లీపురంలో ఇల్లు కట్టించారు.ఈ రోజుకీ అదే ఇంట్లో ఉంటున్నాం. రావుల అంకయ్య గౌడ్ ఆర్థికసాయంతో ఇల్లు కట్టించుకున్న పెద్ద మనిషని నన్ను తన స్థాయి కాదని మాట్లాడుతాడు. నిజంగా నాది ఆ స్థాయి కాదు.ఆర్డీఓ కార్యాలయంలో, జిల్లా కోర్టులో నేను దొంగతనాలు చేయలేను. మేం ఉన్న ఆస్తులు అమ్ముకున్నాం కానీ..ఊళ్లోళ్ల డబ్బుతో కరోనా హౌస్ కట్టుకోలేదు. పొదలకూరు అభివృద్ధి మొత్తం టీడీపీ ప్రభుత్వ హయాంలోనే, కండలేరు ఎడమకాలువ లిఫ్ట్, సోమశిల దక్షిణ కాలువ, సామాజిక ఆరోగ్య కేంద్రం, మెగా మినరల్ వాటర్ ప్లాంటు, ఐటీఐ నిర్మాణం అన్నీ మేం చేసినవే, కూటమి ప్రభుత్వం రాగానే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి సీఎస్ఆర్ నిధులు రూ.92 లక్షలు ఖర్చు పెట్టి వసతులు కల్పించాం. ఏడు మండలాల ప్రజలు డయాలసిస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకుంటున్నారు. డయాలసిస్ సెంటర్ లో 5 బెడ్లు మంత్రి సత్యకుమార్ మంజూరు చేయిస్తే, కంపెనీ సీఎస్ఆర్ ఫండ్ తో మరో మూడు బెడ్లు ఏర్పాటు చేయించాను. ఇనుకుర్తి రోడ్డుకు రూ.1.25 కోట్లు మంజూరు చేయించాం. మండలంలో సీసీ రోడ్లకు రెండు విడతలుగా రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి, రూ.60 లక్షలతో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు నిర్మించా,రూ.18 లక్షల సీఎస్ఆర్ ఫండ్ తో హాస్టళ్లలో మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించాం.18ఆర్ కాలువ కల సాకారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నా, పొదలకూరులోని డీఎన్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలను సీఎస్ఆర్ నిధులతో మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నంలోనూ ఉన్నా, నిత్యం నాపై తిట్లపురాణం చదివేవారు రాజకీయంగా భిక్ష పెట్టిన పొదలకూరు మండలంలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఒక్క పని చేయలేకపోయారు. అభివృద్ధి ఎవరు చేస్తున్నారో పొదలకూరు మండల ప్రజలు గుర్తించాలి. రుస్తుం మైన్, మొగళ్లూరు, దేగపూడి మైన్లను ఎత్తేసినందుకు, మరుపూరులో 57 ఎకరాలను కోటీశ్వరుల పేర్లతో రాసినందుకు, సూరాయపాళెంలో 36 ఎకరాల భూములు అన్యాక్రాంతం చేసినందుకు పొదలకూరు ప్రజలు ఆయనకు ఓట్లు వేసి ఆశీర్వదిస్తున్నారా. అప్పట్లో వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన మస్తాన్ బాబుతో పాటు ఆయన కుటుంబానికి నరకం చూపించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన ఉదయగిరి నారాయణను కరిముల్లా హత్య చేస్తే ఆయన మృతదేహాన్ని 70 మంది పోలీసులతో బలవంతంగా దహనం చేయించి ఆనవాళ్లు లేకుండా చేసేశారు. అన్ని కష్టాలు పడిన తర్వాత కూటమి ప్రభుత్వ పాలన వచ్చింది.ప్రజలకు మంచి రోజులు వచ్చాయి.వ్యవసాయం పూర్వవైభవం సంతరించుకుంటోంది. మళ్లీ డ్రోన్లు, స్ప్రేయర్లు, గ్రాస్ కట్టర్లు, రొటావేటర్లు, కల్టివేటర్లు తదితర వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై రైతులకు అందుబాటులో వచ్చాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 డ్రోన్లను సబ్సిడీపై అందించాం. రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి పథకాలు అందిస్తున్నాం. వైసీపీ హయాంలో మాదిరిగా అధికార పార్టీ వాళ్లకే పథకాలు అనే ఆంక్షలను మేం పెట్టలేదు. పీఏసీఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నా, 1987లో నా మొదటి రాజకీయ పదవి పెద్దచెరుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు.అదే ఏడాది సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ గా ఎన్నికయ్యా ఆ వెంటనే అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం దక్కింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీగా చేసిన వారికి నరకం చూపించారు.అక్రమ కేసులతో అన్యాయంగా జైలుకు పంపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 50 మందికి పై అక్రమ కేసులతో జైలుజీవితం గడిపారు.అమాయకుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయి. కూటమి పాలనలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. నాపై 18 అక్రమ కేసులు బనాయించిన పెద్దమనిషి చీమకు కూడా ద్రోహం చేయరంట నిజమే ఆయన చీమలు, దోమలకు అన్యాయం చేయరు.బీసీలు, దళితులు, గిరిజనులకే చేస్తారు. అప్పట్లో నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు ఊళ్లో కనిపించకుండా పోయాడు.రుస్తుం మైన్ కేసు నమోదు కాగానే చింతామణిలో 57 రోజులు గడిపారు.మరో 87 రోజులు అరణ్యవాసం(జైలు)లో ఉన్నారు. జిల్లాలో జెడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి 204 రోజులు కనిపించకుండా తిరిగిన వ్యక్తికి రెండో పి.హెచ్.డీ ఇవ్వాల్సిందే.

# "యూరియా కొరత వెనుక అవినీతి కథ"




**సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** యూరియా కొరత వెనుక రూ.200 కోట్ల అవినీతి : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్ నెల్లూరు లోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. ఉద్దేశపూర్వకంగానే ప్రైవేటు మార్కెట్‌కు యూరియా తరలింపు అందుకే రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ నుంచి పంపిణీ లేదు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులకు ఎక్కువ యూరియా ఫలితంగా పలుచోట్ల బ్లాక్ మార్కెట్‌కు తరలిన యూరియా దీంతో రూ.600కూ బస్తా యూరియా దొరకని పరిస్థితి : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపణ యూరియా కొరత మాట వినిపించవద్దంటున్న ప్రభుత్వం గ్రీవెన్స్‌లో అర్జీలు ఇవ్వకుండా రైతులను అడ్డుకుంటున్నారు. యూరియా కొరత, రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ఈనెల 9న ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం. రాష్ట్రంలో యూరియా కొరత వెనుక రూ.200 కోట్ల అవినీతి ఉందని, ఉద్దేశపూర్వకంగానే ఎక్కువ యూరియాను ప్రైవేటు మార్కెట్‌కు తరలించారని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. అందుకే రైతు సేవా కేంద్రాలు, మార్క్‌ఫెడ్ నుంచి యూరియా పంపిణీ కావడం లేదని ఆయన గుర్తు చేశారు. యూరియా కావాలన్న రైతుల మాట వినిపించకుండా, నిర్దాక్షిణ్యంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో యూరియా కొరత, రైతాంగం సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏం మాట్లాడారంటే..:

**రూ.200 కోట్ల అవినీతి:**

రాష్ట్రంలో ఏటా దాదాపు 7 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంటుంది. దాంట్లో ఏకంగా 5 లక్షల టన్నుల వరకు యూరియాను వ్యాపారులకే ఇచ్చేస్తే రైతులకు ఎలా అందుతుంది?. అందుకే వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో బస్తా మీద రూ.200 నుంచి రూ.300లు అధిక ధరకు విక్రయిస్తున్నారు. ఈ ఒక్క యూరియా బ్లాక్ మార్కెట్ వ్యవహారంలోనే దాదాపు రూ. 200 కోట్లు చేతులు మారినట్టు స్పష్టంగా అర్థమైపోతుంది. ఆ మేరకు రైతుల జేబులకు చిల్లు పడుతోంది. మరి ఆ డబ్బంతా జేబుల్లోకి వెళ్లిందో త్వరలోనే తేలుస్తాం.

**మంత్రి రైతులకు క్షమాపణ చెప్పాలి:**

డిమాండ్‌కు తగిన యూరియాను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా పంపిణీ చేయకుండా, ప్రైవేటు మార్కెట్‌కు చాలా ఎక్కువ సరుకు పంపించడం వల్ల అది బ్లాక్ మార్కెట్‌కు చేరింది. అందుకే గతంలో రూ.270 కే దొరికిన యూరియా బస్తా , ఇప్పుడు రూ.600 పెట్టినా దొరకని పరిస్థితి నెలకొంది. యూరియా దొరక్క రైతులు నానా ఇబ్బంది పడుతుంటే, సమస్య పరిష్కారంపై ఏ మాత్రం దృష్టి పెట్టని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వారిని అవమానపర్చేలా మాట్లాడారు. పెళ్లిళ్లలో భోజనం కోసం బఫే వద్ద ప్లేటు పట్టుకుని నిలబడినట్లు, రైతులు కూడా యూరియా కోసం నిలబడలేరా? అని వ్యాఖ్యానించడం తప్పు. ఇందుకు వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి.

**ప్రశ్నిస్తే గొంతు నొక్కే ప్రయత్నం:**

డిమాండ్‌కు తగిన యూరియాను కేంద్రం నుంచి రప్పించడంలో విఫలమైన టీడీపీ కూటమి ప్రభుత్వం, ఆ సమస్యను లేవనెత్తే రైతుల గొంతు నొక్కాలని చూస్తోంది. యూరియా కొరతపై ఎక్కడైనా రైతులు నిరసనకు దిగితే, నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తున్నారు. చివరకు గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు కోసం వస్తున్న రైతులను కూడా దారుణంగా అరెస్ట్ చేసి వేధిస్తున్నారు. అసలు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా ఎందుకు పంపిణీ చేయడం లేదు? దీనికి సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి.

**'మీ' మీడియాలో వస్తున్నా కనిపించడం లేదా?:**

యూరియా దొరక్క దాదాపు మూడు నెలలుగా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతుంటే, ఇన్నాళ్లూ కుంభకర్ణుడిలా నిద్ర పోయిన మంత్రి కె.అచ్చెన్నాయుడు.. మా పార్టీ నిరసన కార్యక్రమాన్ని ప్రకటించడంతో హడావుడిగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి, యూరియా కొరత లేదని చెప్పే ప్రయత్నం చేశారు. కేంద్రం నుంచి యూరియా వస్తున్నా బ్లాక్ మార్కెట్‌కు తరలి పోతుంటే ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పకుండా.. రైతులు ఆ మాత్రం క్యూలైన్లలో నిలబడలేరా? అని ఎగతాళిగా మాట్లాడటం సిగ్గుచేటు. యూరియా కొరతపై చివరకు టీడీపీ అనుకూల పత్రికల్లో రాస్తున్నా మంత్రి కళ్లకు కనిపించడం లేదా?. ఇంకా కేంద్రం కేటాయించిన యూరియాలో సింహభాగం ప్రైవేటు డీలర్లకు ఇచ్చేయడం వల్లే కొరత ఏర్పడిందని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. మరి రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి నిబంధనలను అతిక్రమించి మరీ 50 శాతం కన్నా అధికంగా ప్రైవేట్ డీలర్లకు ఎందుకు కేటాయించాల్సి వచ్చిందో మంత్రి చెప్పాలి.

**ఈనెల 9న నిరసన కార్యక్రమం:**

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది. వ్యవసాయ అవసరాలను ఫణంగా పెట్టి, రైతులను దోచుకోవడానికి కూడా ప్రభుత్వం ఏ మాత్రం సిగ్గు పడటం లేదు. ఒకవైపు యూరియా దొరకడం లేదు. మరోవైపు పండిన పంటలకు మద్దతు ధర లభించడం లేదు. ఇక ఉచిత పంటల బీమా లేక ప్రకృతి వైపరీత్యాలు సంభవించి, పంట నష్టం జరిగితే కనీసం పరిహారం కూడా అందడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై ఈనెల 9న వైయస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతోంది. ఆ రోజున ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, ఆ తర్వాత ఆ అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వివరించారు.

## పోలేరమ్మ జాతరకు సంబంధించి నిర్వహించిన అధికారుల సమన్వయ సమీక్షా సమావేశంలో కురుగొండ్ల



**సెప్టెంబర్ 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** తే.03/09/2025 దిన వెంకటగిరి పట్టణములోని పింజల వీరయ్య కళ్యాణ మండపం నందు ఈ నెల 10,11వ జరుగు శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ జాతర కు సంబందించి అధికారుల సమన్వయ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ గారు,జిల్లా హర్షవర్ధన్ రాజు గారు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా గారు, డియస్పీ గీతా గార్లతో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు ఈ పోలేరమ్మ దేవస్థాన ఈఓ గారు, చైర్మన్, మండల ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్, జిల్లా గారు, అన్ని శాఖల ముఖ్య అధికారులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధం కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు,అధికారులు, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో కాలిబాటల వల్ల మంచి దిగుబడి

**వెలుగు ఏపీయం ఖాదర్ వల్లి**



**వీరబల్లి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** వరిలో కాలిబాటల వల్ల మంచి దిగుబడి వస్తుందని వెలుగు ఏపీయం ఖాదర్ వల్లి అన్నారు. బుధవారం కమ్మపల్లి రామ్ ప్రసాద్ రైతు పొలంలో వారినాటు పరిశీలించారు. వీరబల్లి, సోమవరం గ్రామాలను సమీకృత వ్యవసాయ పథకంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వారినారు కొనలు కత్తిరించడం వల్ల ఎక్కువ పిలకలు వస్తాయన్నారు.కాలిబాటలు ఉంచడంవల్ల మొక్కకు కావలసిన గాలి, వెలుతురు అంది చీడ,పీడలకు అవకాశం తక్కువన్నారు. వారి సాగులో అజోళ వేయడం వల్ల మంచి పోషకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్. పి. ఓ. సీసీ గంగాధరం, మండల యాంకర్ పర్సన్ అనిత,సి. ఆర్. పి. రెడ్డెమ్మ, ఫార్మర్ మిత్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

## చమర్తి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వీరబల్లి ఎంపీడీవో జవహర్ బాబు



**రాజంపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ గౌరవనీయ చమర్తి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన వీరబల్లి ఎంపీడీవో జవహర్ బాబు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ బాబు ఎంపీడీవోను మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంపీడీవోకు మండలం అభివృద్ధి కార్యక్రమాల అమలులో తగు సూచనలు ఇచ్చారు. ఆయనతోపాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భానుగోపాలరాజు దుర్గామాంజనేయులు భాస్కరరాజు నందకుమార్ నాయుడు వెంకట్ రాజు బొంగాని మల్లికార్జున రామకృష్ణంరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ సెల్ అధ్యక్షుడు నక్కా సుధాకర్ గారిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం, నాగసానిపల్లె గ్రామానికి చెందిన మైదుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీ నక్కా సుధాకర్ గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న విషయాన్ని తెలుసుకొని, నాగసాని పల్లెలోని వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి, ప్రమాదం జరిగిన విషయంపై ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆశించిన వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు నక్కా సుధాకర్ గారిని పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కడప జిల్లా, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నేట్లపల్లి శివరాం గారు, ఇతర బీసీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పలు వినాయకుని విగ్రహాల దగ్గర పూజ మరియు అన్నదానం


**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం గాలివీడురోడ్డు యలక్కాయ చెట్టు దగ్గర వినాయకుని విగ్రహం దగ్గర పూజ మరియు అన్నదానం రాయచోటి పట్టణం పాత రాయచోటి వాల్మీకి వీధిలో వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదానం రాయచోటి పట్టణం కొత్తపేట పాలకొండరాయుడు గారి వీధిలో వినాయక విగ్రహం దగ్గర ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదానం కార్యక్రమంరాయచోటీ పట్టణం గౌతమ్ హాల్ ఎదురుగా మాండవ్య నది ఒడ్డున శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు.వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆర్ఆర్ఆర్ (రిపేర్, రెనోవేషన్, రెస్టోరేషన్)

**సెప్టెంబర్ 3 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** స్కీం ద్వారా జిల్లాలో జలవనరులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పంటలకు నీటిని సమృద్ధిగా అందించేందుకు, నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భజలాలు పెంచడమే ఆర్ ఆర్ ఆర్ స్కీం ప్రధాన లక్ష్యంగా చెప్పారు. డ్వామా, భూగర్భజల, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా రూ.35519.56 లక్షల అంచనా వ్యయంతో జిల్లాలో ప్రతిపాదించిన 220 మైనర్ ఇరిగేషన్ చెరువులను క్షుణ్ణంగా పరిశీలించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ స్కీం ద్వారా సుమారు 26928 హెక్టార్ల ఆయకట్టు అభివృద్ధిలోకి వస్తుందని కలెక్టర్ చెప్పారు. చెరువులను అభివృద్ధి చేసిన తరువాత ఉపాధిహామీ పథకం ద్వారా ప్లాంటేషన్, వాకింగ్ ట్రాక్ మొదల్కెన పనులను చేపట్టాలని డ్వామా పీడీకి సూచించారు. గ్రౌండ్‌వాటర్ అధికారులు అవరసమైన సాంకేతిక సహాయాన్ని



అందించాలన్నారు. జిల్లాలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలుచేసి రైతులకు మేలు జరిగేలా, నీటి సామర్థ్యం, భూగర్భజలాల పెంపు పెరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. తొలుత ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్ ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా చేపట్టాల్సిన చెరువులు, కాలువలు, చెక్‌డ్యాంల బలోపేతం, మరమ్మతు పనులు చేపట్టడం, నీటిపారుదల అవకాశాలను మెరుగుపరచడానికి చేపట్టాల్సిన చర్యలను కమిటీకి వివరించారు. ఈ సమావేశంలో కేంద్రప్రభుత్వ భూగర్భజల విభాగం శాస్త్రవేత్త పెరిక యాదయ్య డ్వామా పీడీ గంగాభవాని, భూగర్భజల డిప్యూటీ డ్కెరెక్టర్ శోభన్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ విజయభాస్కర్, ఇరిగేషన్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుంది

*ఆప్ కి ఆవాజ్ ప్రత్యేక సంచిక విడుదల*

**రాయచోటి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విశాల భారతదేశం ఏర్పాటు అయితే నేడు పాలించే పాలకులు చేసే తప్పుడు విధానాల వల్ల దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు కె. జీవానందం, మావులూరి విశ్వనాథ్ మండెం సుధీర్ కుమార్ ఓర్సు వీరభా స్కర్ లు వారి చేతుల మీదుగా ఆప్ కీ ఆవాజ్ ఇస్లామిక్ ఇయర్ (1447) ప్రత్యేక సంచిక విడుదల చేశారు.బుధవారం సాయంత్రం ఎన్జీవో హెూం లో ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కే జీవానందం మాట్లాడుతూ, చిన్న గాయమైతేనే దేహం తల్లడిల్లి పోతుంది. అలాంటిది దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ఆయన రాజకీయ పార్టీలను ప్రశ్నిం చారు.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీస్తూ వారి నమ్మకాలను కాలరాస్తూ



పబ్బం గట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాయని అయితే ఆప్ కి ఆవాజ్ రాజకీయ చైతన్యంగా మారి వారి భరతం పడుతుందని అన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ మాట్లా డుతూ ఆప్ కి ఆవాజ్ మౌనజాతుల మనోభావాలను దెబ్బతీయాలనుకునే రాజకీయ నాయకులకు గుణపాఠం నేర్పా లంటే ఆప్ కీ ఆవాజ్ లాంటి లౌకిక భావం ఉన్న సంఘాలు బలమైన రాజకీయ శక్తిగా ఎదిగి రాజ్యా ధికారం దక్కించుకోవాలని అందుకు కలిసి వచ్చే ప్రజాసం ఘాలను కులసంఘాలను బీ.సీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని ముం దుకు సాగాలని అందుకు తమవంతు మద్దతు ఉంటుందని వారన్నారు.

# వినాయకుని నిమజ్జనం ఉత్సవంతో ఉత్సాహంగా పోలీసు హెడ్‌క్వార్టర్స్



ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఘనంగా కార్యక్రమం

**రాయచోటి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 7 రోజుల పాటు వినాయక చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహాలతో సాగాయి. బుధవారం జరిగిన నిమజ్జనం కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉమెన్ పోలీసులు, జిల్లా పోలీసు కార్యాలయ మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక ఆటలు.. జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు జెండా ఊపి ప్రారంభించారు. మ్యూజికల్ చైర్స్ లెమన్ అండ్ స్పూన్



విజేతలకు అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు, ఏఆర్ డిఎస్పీ యం.శ్రీనివాసులు గారు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డును వేలం వేయగా జిల్లా పోలీసుకార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ మజ్జారి. సునీల్ కుమార్ గారు 57,000 రూపాయలతో దక్కించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. డప్పుల మోత నృత్యాలతో వినాయక విగ్రహాన్ని ఉత్సాహభరితమైన ఊరేగింపుగా నిమజ్జన ప్రాంతానికి తీసుకెళ్లి, పండగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుక విజయానికి సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన అదనపు ఎస్పీ



(పరిపాలన) యం. వెంకటాద్రి గారు. విగ్రహ దాత ఏఆర్ పిసి 427 కె. పరమేశ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు."వినాయక చవితి ఐక్యత, శాంతికి ప్రతీక. సమాజ శాంతి భద్రతల కోసం ప్రజల సహకారం ఎంతో అవసరం." అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ యం.శ్రీనివాసులు, ఎస్బి ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ యం.తులసీరాం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వి.జె.రామకృష్ణ, టి.జాన్ జోసఫ్, యం. పెద్దయ్య, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, హెూంగార్డులు, పోలీసు కుటుంబ సభ్యులు, స్తానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపుతో నా తండ్రి రామరాజుపై అక్రమ కేసు





*-ముదునూరి మురళీ కృష్ణంరాజు*

**కాకినాడ జిల్లా,సెప్టెంబర్ 03( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో వైసీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్రమ కేసులకు తెరలేపుతూ నియోజకవర్గంలో ఎప్పుడూ లేని సంస్కృతి తీసికొస్తుందని మండిపడ్డారు.86 సంవత్సరాల వయస్సు ఉన్న నా తండ్రి ముదునూరి రామరాజుపై ఎంపీడీవో కుమార్ బాబు అధికార పార్టీ అండదండలతో అక్రమంగా కేసులు పెట్టించారని ఆరోపించారు. రాజకీయాలకు సంబంధం లేని తన తండ్రి రామరాజుపై రాజకీయ కక్షలో భాగంగానే మహిళా పోలీసుతో అసభ్యంగా ప్రవర్తించారంటూ అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.ఈ ఘటనపై జిల్లా స్థాయి అధికారులతో కమిటీ వేసి నిజ నిర్ధారణ చేసి అక్రమ కేసుకు పాల్పడిన ఎంపీడీవోని సస్పెండ్ చేయాలని మురళీ కృష్ణంరాజు డిమాండ్ చేశారు.తన తండ్రి మానసిక క్షోభకి గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు. ముదునూరి మురళీకృష్ణంరాజుకి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివ కుమారి,ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ హాజరై మీడియాతో మాట్లాడుతూ 86 సంవత్సరాల ఉన్న ముదునూరి రామరాజుపై సభ్య సమాజం తలదించికునేలా అక్రమంగా కేసు పెట్టడం బాధాకరమని ఈ ఘటనకు బాధ్యుడైన ఎంపీడీవోని సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆగ మేఘాలపై కేసు నమోదు చేసిన పోలీసులు తీరును వారు తప్పు పట్టారు.నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు హాజరై మురళీ కృష్ణంరాజుకి మద్దతుగా నిలిచారు.

## గణనాధుని సేవలో మండిపల్లి



**రామాపురం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** రామాపురం మండలం లోని రాచపల్లి గ్రామం, గంగనేరు నందు గ్రామ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వినాయక మండపం సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్న టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిసెల్లో నివసించే అభిమానులు పిలుపుతో విచ్చేసిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు గారు



**రాయచోటి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం వరిగ రోడ్డు మునెప్పగారిపల్లె ఎదురుగా మాండవ్య నది ఒడ్డున గుడిసెలు వేసుకొని నివసిస్తున్న తన అభిమానులు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని కలిసి ఒక్కసారి మీరు మా గుడిసెలను సందర్శించాలని అభిమానంతో పిలవగా బుధవారం మధ్యాహ్నం ప్రసాద్ బాబు గారు వారి గుడిసెలు దగ్గరికి వెళ్లినప్పుడు వారు చూపించిన ప్రేమను, అభిమానాన్ని ప్రసాద్ బాబు గారు చాలా సంతోషం వ్యక్తం చేసారు.

## ఆక్రమించిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు




**సంబేపల్లి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** సంబేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీ బుర్రవాండ్ల పల్లెలో సర్వే నెంబర్ 162/5 లోని కొంత ప్రభుత్వ భూమి ( గుట్ట ) ని అదే గ్రామానికి చెందిన గోపగాని రెడ్డయ్య అనే వ్యక్తి ఆక్రమించాడని ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదును అందుకున్న సంబేపల్లి ఎమ్మార్వో అధికారులకు సంబంధిత భూమిని సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మార్వో ఆదేశాలతో వీఆర్వో ,సర్వేయర్ మరియు అధికారులు సంబంధిత స్థలానికి వెళ్లి సర్వే చేయగా ప్రభుత్వ భూమిగా తేలినది.తదుపరి సంబేపల్లి ఎమ్మార్వో ఆధ్వర్యంలో అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి,సదరు భూమి ని ఎవరైనా ఆక్రమించిన,అక్రమ కట్టాల నిర్మించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అడ్డగోలుగా రోడ్డుపై ఇసుక లారీల నిలుపుదల అవస్థలు పడుతున్న వాహనదారులు



**కొవ్వూరు,తాళ్లపూడి,సెప్టెంబర్3, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూ రు నియోజకవర్గం కుమార దేవం ఇసుక పాయింట్లు వద్ద ఇసుక కోసం వచ్చిన లారీలు అడ్డగోలు పార్కింగ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నా రు. అసలే సింగిల్ రోడ్ ఆపై భారీ వాహ నాలు రోడ్డుకి అడ్డం గా పార్క్ చేయడం పరిపాటిగా మారింద ని ఏటిగట్టు పై ప్రయాణం చేయాలంటే చిన్న పిల్లలతో నరకం చూస్తున్నామని స్థానికు లు మరియు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక వ్యాపారస్తులు డబ్బు సంపాదన మీదే కానీ ప్రజల భద్రతపై ఎటువంటి రోడ్డు జాగ్రత్తలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతు న్నా అధికారులు పట్టించుకోక పోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి


## ఎంపిడిఓగా అదనపు బాధ్యతలు చేపట్టిన పి సింహాచలం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల పరిషత్ అభివృధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను పొందూరు సింహాచలం బుధవారం నాడు చేపట్టారు. గతంలో ఎంపిడిఓ గా విధులు నిర్వహించిన మన్మథ రావు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా పి సింహాచలం ను ఎఫ్. ఏ.సి గా నియమిస్తూ జెడ్పీ సి.ఈ. ఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్నారు.వీటితోపాటు అధికారుల ఉత్తర్వులు మేరకు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉన్న యూరియా పై సమాచారాన్ని రైతులకు అందుబాటులో ఉంచాలి.





**యూరియా అందుబాటుపై దుష్ప్రచారాన్ని అరికట్టాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో గ్రామస్థాయి వరకు అందుబాటులో ఉన్న యూరియా పై సమాచారాన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి లోని సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో ఎరువుల అందుబాటుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో యూరియా కొరతను కృత్రిమంగా సృష్టించారని జిల్లాలలో కొరతలేదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దీనికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఎస్పీలను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మార్కెటింగ్ శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో మండల మరియు గ్రామస్థాయిలలో రైతులకు అందుబాటులో ఉన్న యూరియా పై తగిన సమాచారాన్ని చేరవేసి యూరియా పై ఉన్న దుష్ప్రచారాన్ని అరికట్టాలని ఆదేశించారు. వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖల మండల మరియు గ్రామస్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మరియు మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మెడికల్ క్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**తాళ్లపూడి, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధి కారి వెంకటేశ్వ రరావు ఆసుపత్రిలోని పలు పత్రాల ను తనిఖీ చేశారు. అనంతరం యువ ప్రెస్ టీం తో మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి నాణ్యతను పరిశీలనకు శాంపిల్స్ ను సేకరించామన్నారు ప్రస్తుతం ఏఎన్ఎం మరియు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే జరుగుతుం దని గ్రామ ప్రజలు ఎవరైనా జ్వరాల బారి న పడితే తక్షణమే వైద్యం అం దించే దిశగా చర్యలు తీసుకుం టున్నా లోమని అన్నారు. అంతేకా కుండా ప్రజల సౌకర్యార్థం మెడి కల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. ప్రజలందరూ కూడా నివసించే ప్రాంతాల్లో దోమలు వ్యాపించ కుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నా రు.అనంతరం డిప్యూ టీ డి ఎం అండ్ హెచ్ ఓ కూడా ఆసుపత్రిని సందర్శించారు ఈ కార్యక్రమం లో డాక్టర్ హారిక తో పాటు ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు

# వారం రోజులుగా తీవ్రమైన మంచినీటి సమస్యతో ఆందోళన చెందుతున్న అనంతగిరిగ్రామస్తులు. పట్టించుకోనిఅధికారులు

**అనంతగిరి మండలం సెప్టెంబరు 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా ఉంది మండల కేంద్ర పరిస్థితి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అంతగిరి మండలం. అనంతగిరి గ్రామానికి గత వారం రోజులుగా మంచినీటి సరఫరా లేక స్థానిక ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు పడుతూ వర్షపు నీటిని పట్టుకొనినిలువ చేసి అన్ని అవసరాలకు ఉపయోగించు కుంటున్నారు. వర్షపు నీటిని ఉపయోగించడం వల్ల అనారోగ్య ఇబ్బందులు పడవలసి వస్తుందని స్థానికులు వాపోతున్నారు .వారం రోజులుగా నీరు సరఫరా లేకపోవడం వలన మూడు కిలోమీటర్ల దూరనగల మర్దగూడ గ్రామానికి సమీపమును న్నగేగడ్డ వద్దకు వెళ్లి మంచి నీరును డ్రమ్ములతో ఆటోలో.ఇతర చిన్న.చిన్న వాహనాలతో తీసుకుని రావాల్సిన దుస్థితి ఏర్పడిందని. మండల కేంద్రం అనే పేరు తప్ప కేంద్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించే నాధుడే లేకపోవడం విచారకరమని. మంచినీటి విభాగం అధికారులు ఏం చేస్తున్నారో.ఎక్కడున్నారో అర్థం కాని పరిస్థితి దాపరించిందని ఎలాగో అధికారులు స్థానికంగా ఉండరువారికి ఈ సమస్య అవసరం లేదు. కనీసం పంచాయతీ పాలకులైన పట్టించుకోని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలనే ఆలోచన లేకపోవడం చాలావిచారించదగ్గ విషయమని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒక్క మంచి నీటి సమస్య కాకుండా ఇతర సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. వర్షాలు కురవడం వల్ల వర్షం నీరైన దొరికిందని లేకుంటే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతంవంట



వార్పులకు వర్షం నీరు ఉపయోగిస్తున్నామని మహిళలు చెబుతున్నారు. ప్రస్తుతంవర్షం నీరును వంటలకు.తాగడానికి ఉపయోగించడం వల్ల జలుబు. జ్వరాలు వచ్చాయని చెబుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎవరైనా ఉంటే శాఖాపరమైన చర్యలు చేపట్టి పరిష్కారం చూపాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. ఆటోలో నీరు తెచ్చుకుంటున్న దృశ్యం కనబడుతుంది ముందుగా అధికారులు పాలకులు గమనించాలి.

## డ్రోన్ల నిఘాతో వినాయక నిమజ్జనాలకు పోలీసుల పటిష్ట భద్రత



**బాపట్ల సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.జనసందోహం అధికంగా ఉండే నిమజ్జన ప్రదేశాలను డ్రోన్ల సాయంతో పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 2,561 వినాయక విగ్రహాలు ఏర్పాటు కాగా, వీటిలో ఎక్కువ శాతం వాడరేవు, సూర్యలంక, రామాపురం సముద్రతీరాలు, ఎన్ఎస్పి కాలువల్లో నిమజ్జనం కానున్నాయి.ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక నియంత్రణతో పాటు నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, లైటింగ్, క్రేన్ల వంటి సదుపాయాలను కూడా కల్పించినట్టు ఎస్పీ తెలిపారు. నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరగాలంటే ప్రజలు తప్పనిసరిగా పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ం

## దసరా ఉత్సవాలలో భాగంగా పందిరికి పూజ చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం

**అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు**



**బద్వేల్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని స్థానిక అమ్మవారి శాల వీధిలో దసరా పండగ పురస్కరించుకొని ఈరోజు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు , సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దసరా పుష్కరించుకొని పందిరి కర్ర నాటి, పందిరి కర్ర కు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అమ్మవారు ఆశీస్సులతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలం నాగరాజు రావు, వైస్ ప్రెసిడెంట్ దరిశ సుబ్బరాజు, యాదర్ల కృష్ణ మురళి, జుట్టూరు నాగరాజు, జాయింట్ సెక్రెటరీ సగళ గోవింద స్వామి, సునీల్ కుమార్, కొండపల్లి సుభాష్ కుమార్, కొప్పరపు శ్రీనివాసులు, అనుముల శెట్టి సుబ్రహ్మణ్యం, సగళ రాధాకృష్ణ, చందు, దరిశ సుబ్రహ్మణ్యం, లచ్చి, రవి, దేవతి సుబ్బారావు, తులసి సుబ్బారావు శ్రీరాములు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో వివాదాలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

- ఆత్మహత్యను కూడా స్వలాభంగా మార్చుకోవడం దుర్మార్గం
- ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ ఇంచార్జీపై మాజీ ఎ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ఫైర్
- వ్యక్తిగత కారణంగా గ్రామంలోని వ్యక్తి చనిపోతే నన్ను బాధ్యుడిని చేయడం ఎంతవరకు సబబు
- గ్రామాల్లో వివాదాలు సృష్టించడమే పనిగా పెట్టుకున్న చింతాడా
- నా కారణంగా చనిపోయాడని చెప్పడానికి ఒక్క సాక్ష్యం ఉందా
- ఆర్థిక ప్రయోజనాల కోసం కూటమి నాయకులపై బురద జల్లే ప్రయత్నం
- ఇటువంటి నీచ రాజకీయాలు మానుకోవాలి



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి చింతాడ రవికుమార్ పై పొందూరు మండల మాజీ ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ఫైర్ అయ్యారు.వివరాల్లోకి వెళ్తే ఒకే పార్టీలో ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడిన స్థల వివాదం ,కుటుంబ కలహాలు కారణంగా మనస్తాపంతో వైసిపి పార్టీకి చెందిన వార్డు సభ్యుడు మొదలవలస వరాహ నరసింహులు ఆత్మహత్యకు పాల్పడితే వైసిపి నాయకులు ఈ విషయాన్ని కూటమి నాయకులపై నెట్టి శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొందూరు మండలం ధర్మపురం గ్రామంలో స్థల వివాదం కారణంగా వరహానర్సింహులు అనే వ్యక్తి తన సమస్య పరిష్కారం కాకపోవడంతో దిక్కుతోచక అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్యకు పాల్పడి చనిపోతే అదే అదునుగా తీసుకుని కూటమి ప్రభుత్వంపై బురద జల్లెందుకు వైసీపీ నేతలు సిద్ధం అయ్యారన్నారు. వరహా నర్సింహులు తన స్థల వివాదాన్ని పరిష్కరించాలని గ్రామ పెద్దలని సంప్రదించి సమావేశం ఏర్పాటు చేయగా అన్నెపు రాము తనకు వీలు కుదరక ఆ సమావేశానికి హాజరు కాలేదని తెలిపారు.ఇదే అదునుగా కూటమి నాయకుల వేధింపులు కారణంగా ఆయన చనిపోయాడని తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అతను చనిపోవడానికి కూటమి నాయకులకు అసలు సంబంధం ఏమిటని అన్నెపు రాము ప్రశ్నించారు. పరామర్శ చేయడానికి వచ్చిన చింతాడ రవికుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి వెళ్లిపోవాలి అంతే కాని గ్రామంలో వివాదాలు సృష్టించకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు నా కారణంగా చనిపోయాడని చెప్పడానికి ఒక్క సాక్ష్యం అయినా ఉందా అని ఆయన వైసిపి నేతలను ప్రశ్నించారు. స్థల వివాదంలో ఉన్న వరహా నరసింహులు , కనిమెట్ట గ్రామానికి చెందిన అన్నెపు గిరి ఇద్దరు వైసిపి పార్టీకి చెందిన వారేనని ,ఆర్థిక ప్రయోజనాల కోసమా ఈ నెపాన్ని కూటమి నాయకులపై రుద్దడం సరికాదన్నారు. కూటమి నాయకుల వల్ల చనిపోయారని ఆరోపిస్తే వైసిపి పార్టీ అధిష్టానం నుండి 10 లక్షల వస్తాయన్న తప్పుడు దురుద్దేశ్యంతో ఇంతటి విఘాతానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి గ్రామ సర్పంచ్ వైసిపి నాయకుడు మొదలవలస పాపారావు ,వైసిపి నేతల మధ్య జరిగిన ఆడియో సంభాషణ కూడా తన వద్ద ఉందని , ఇప్పటికైనా శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని లేనియెడల పర్యవసానం వేరేగా ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## సప్తపుర గ్రామ రైతులకు అందని యూరియా

**- అధికారులను నిలదీసిన రైతులు**
**- అండగా నిలిచిన వైసీపీ ఇంచార్జ్ సనపల బ్రదర్స్**




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి నిర్లక్ష్య ధోరణితో రైతన్నలకు ఎరువుల విషయంలో ఇబ్బందులు తప్పడం లేదు. ఇందులో భాగంగా బుధవారం నాడు ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో సచివాలయం ఎస్ కాలనీ -1 రెవెన్యూ పరిధిలో గల సప్తపుర గ్రామం లో రైతులకు యూరియా కొంత మందికే అందిందని,మరి కొంత మందికి రైతులకు యూరియా అంద లేదని అవేదన వ్యక్తం చేశారు.రైతుల బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కన్నీరు మున్నీరు అయ్యారు.దీంతో వైసిపి ఇంచార్జ్ సనపల బ్రదర్స్ రైతులకు అండగా నిలిచారు. సచివాలయంకి 400నుంచి 550 యూరియా బస్తాలు వచ్చినప్పటికీ రైతులకు ఎరువుల పంపకంలో కొరత ఎందుకు ఏర్పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు .ఆ బస్తాలు ఎవరి ఎవరికి ఇచ్చారో చెప్పాలని వారు అధికారులను నిలదీశారు. యూరియా బస్తాలుపై కొంత మంది బడా బాబు నాయకులు చేతి వాటం ఉందని పలు చోట్ల విమర్శలు వినిపిస్తున్నాయని,దీని పై జిల్లా అధికారి యంత్రాంగం స్పందించి సమగ్ర విచారణ చేపట్టి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రైతుల విషయంలో నిర్లక్ష్యం తగదు

- ఎరువులను అందించడంలో కూటమి సర్కార్ విఫలం
- ఎరువుల కొరతతో రైతులకు తప్పని ఇక్కట్లు
- విత్తు నుండి విక్రయం వరకు రైతులకు అన్నీ సమస్యలే
- పండించిన పంటలకు కొరవైన గిట్టుబాటు ధర
- ఆర్బీకేలకు రావల్సిన స్టాక్ లను అటు నుండి అటే బ్లాక్ మార్కెట్ కి తరలింపు
- వైసీపీ హయంలో రైతుల ఇంటి వద్దకే విత్తనాలు ,ఎరువులు
- కౌలు రైతులని ఆదుకునే నాధుడే లేడు
- వికలాంగులపైన కనికరం లేదా
- అన్యాయంగా ఫించన్లు తొలగించి వారి కారణాలకు కారణం అవుతున్నారు
- కూటమి అరాచకాలతో ఇబ్బందుకు ఎదుర్కొంటున్న అన్ని వర్గాల ప్రజలు
- వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ,వైయస్సార్సీపి ఎ రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ



**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులకు అవసరమైన ఎరువులను అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆరోపించారు. రైతుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ శ్రీకాకుళం నగరంలో ఓ ప్రవేట్ నగరంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి సర్కార్ కు రైతుల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలంలో రైతులకు అడుగడుగునా అడ్డంకులు అవాంతరాలు ఎదురవు తున్నాయన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇంటి వద్దకే విత్తనాలు, ఎరువులు వంటి అనేక సేవలు అందించే పరిస్థితి ఉండేది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఉల్లి, పొగాకు, మామిడి వంటి పంటలు రోడ్డున పడేయాల్సిన పరిస్థితి చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులకు ఖరీఫ్ ప్రారంభం నుంచే విత్తనాలు అందించడం నుంచి ఎరువులు ఇచ్చేవరకు అన్నింటిలో ఇబ్బందులు గురిచేస్తున్నారు. ప్రతి గ్రామంలో కూటమినేతలకే ఎరువులు అందించే మిగిలిన వారందరికీ మొండి చేయి చూపించడం సరికాదన్నారు. రైతులకి అందించాల్సిన ఎరువులు ప్రైవేట్ డీలర్లకు బ్లాక్ మార్కెట్లో ప్రభుత్వమే అమ్మేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్నారు. ఈ వయమి కాకుండా వ్యవసాయ అధికారుల చేత కాకి లెక్కలు చెప్పించి రైతులని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసా డబ్బులను 20 వేలకు పెంచి రెండేళ్లయిన పైసా రైతులు ఖాతాలో వేయకుండా మోసగించారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి అప్పులు మాత్రం 15 నెలల కాలంలో రూ 209085. కోట్లు చూపిస్తున్నారు. అప్పులు చూస్తే భారీగా ఉన్న రాష్ట్రంలో ప్రజలకి ఒక్క రూపాయి కూడా ఇచ్చిన సందర్భాలు లేవని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి హయాంలో ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమరూపేనా లక్షలాది రూపాయలు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. కౌలు రైతుల్ని ఆదుకున్న నాధుడే లేకుండా పోయారని అన్నారు. వికలాంగుల్ని పింఛన్లు తీసేసి బలవంతపు మరణాలకు కారణం అవుతున్నారని అన్నారు. చాలామంది వికలాంగులు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ వెయ్య ప్రయాసలకు గురవుతున్నారని వారి పాపం కూటమిదేనని మండి పడ్డారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల్ని దగా చేసే ప్రభుత్వాలేవీ ఇప్పటివరకు మానుగడలో లేవని మండిపడ్డారు. ఉచిత పంటల భీమా ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇవ్వకుండా ఆ భారం వేయడం సరికాదన్నారు. వ్యవసాయ యాంత్రికరణకు ఇప్పటివరకు ఒక రూపాయి ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. వ్యవసాయ యాంత్రిక అన్న పేరుతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు అవినీతికి పాల్పడిన విషయం రాష్ట్రంలో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. కూటమి కార్యకర్తలు ఎరువుల్ని తమ ఇళ్ల వద్ద ఉంచుకొని బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకోవడం సరికాదు అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు లోకనాథం పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నేరం:





వైద్యురాలు ఎస్. శ్రీవాసవి

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ పోడూరు, సెప్టెంబర్ 3:** లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరము అని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్. శ్రీ వాసవీ తెలిపారు. పోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్ట్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారి డా శ్రీ వాసవీ మాట్లాడుతూ ఈ చట్టం, గర్భం ధరించడానికి ముందుగాని, గర్భం ధరించిన తర్వాత గాని పుట్టబోయే బిడ్డ లింగ ఎంపిక/నిర్ధారణను నిరోధిస్తుంది. అని ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ చేయు సామర్థ్యం ఉన్న ఏ యంత్రమైనా వైద్యశాలైన సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అని తెలిపారు సంబంధిత గర్భిణీకి గాని, ఆమె బంధువులకు గాని ఏ ఏ విధమైన అంటే మాటలు లేదా సైగలు లేదా ఏ రూపంలోగాని పుట్టబోయే బిడ్డ లింగ వివరాలను వెల్లడించడం నిషేధం అని తెలిపారు ఏ మీడియా ద్వారా గాని లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు చేసేందుకు ఎవరికీ అనుమతి లేదు. అని తెలిపారు ఈ చట్టంలోని నిబంధనలు మొదటి సారి ఉల్లంఘించిన వైద్యులు/ నిపుణులుకు ఇతరులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించబడుతుంది. తదుపరి ఉల్లంఘనకు యాభై వేల రూపాయల జరిమానాతోబాటు ఐదేళ్ల జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుంది. అని తెలిపారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగిన, అడగమని ప్రోత్సహించిన మరియు చెప్పిన వారికి మొదటి తప్పుకు చట్టప్రకారం మూడేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 50 వేలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఇదే నేరం తదుపరి చేసినట్లైతే ఐదేళ్ల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా తప్పదన్నారు. ఈ నేరాన్ని చేసిన డాక్టరుకు పై శిక్షలతో పాటు వారి వైద్య పట్టా భారత వైద్య మండల్ నందు మొదటి తప్పుకు ఐదేళ్లు తదుపరి చేసినట్లైతే పూర్తిగా రద్దు చేయబడుతుందన్నారు. ఆడపిల్లల సంఖ్యను పెంచాలని ఆడ, మగ, సమతుల్యాన్ని సాధించాలని ఈ సందర్భము గా తెలిపారు ఈ కార్యక్రమము లో ఐసిడిఎస్ సిడిపిఓ ప్రాజెక్ట్ ఎం. ఉమ, రమేష్ రెడ్డి, సి హెచ్ ఓ, ఏసి డిపిఓ, సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిధిలాస్థితిలో అనంతగిరి సామాజిక భవనం పరిస్థితిని వివరిస్తున్న పిసా కమిటీ అధ్యక్షుడు దండు సేన దనేశ్వరరావు.

**అనంతగిరి మండలం .సెప్టెంబర్ 3. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి గ్రామంలో స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం లక్షలాది రూపాయలతో నిర్మాణం చేపట్టిన సామాజిక భవనం నేడు శిథిలాస్థితిలో మూలకు చేరింది సామాజిక భవనం అనేది పంచాయతీ అధీనంలో ఉంటుందిభవనము యొక్క అలనా పాలన అంతాపంచాయితీ చూసుకోవాల్సి అవసరం ఉంది కానీ పంచాయతీ పాలకులు. అధికారులు నిర్లక్ష్యంగా విడిచి పెట్టడం వల్ల భవనం శిథిలాస్థితికి చేరుకుంటూ ఎందుకు పనికి రాకుండా ఉంది. భవనము చుట్టు చెత్తా. చెదారంపిచ్చిమొక్కల తోనిండి పరిసర ప్రాంతమంతా కంపు కొడుతుందనీ అనంతగిరి గ్రామపంచాయతీపిసా కమిటీ అధ్యక్షుడు దండు సేన దనేశ్వరరావు బుధవారం నాడు అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రిక కలిసి పరిస్థితి వివరించారు. ప్రజలకు అవసరమైన ఈ భవనం ఈ విధంగా తలుపులు. కిటికీలు లేకుండా ఉండటం చాలా బాధాకరమైన విషయమని ఇంత మంచి భవనాన్ని పంచాయతీ అధికారులు. పాలకులు ఎందుకు నిర్లక్ష్యంగా విడిచిపెట్టారో అర్థం కాని పరిస్థితిని అధ్యక్షులువాపోయారు. భవనం మరమ్మతుల కోసం పంచాయతీ నిధులు ఏమైనా ఉంటే మంజూరు కోరుతూ పిసాకమిటీ తీర్మానం అనంతగిరి పంచాయతీ కార్యదర్శి అందజేస్తామని తెలిపారు పీసా కమిటీ ఆధ్వర్యంలో తిరిగి మరమ్మత్తులు జరిగేటట్లు కృషి చేస్తానని అన్నారు.



## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా డివిఎస్ శివరామకృష్ణ నియామకం



**బద్వేల్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది డివిఎస్ శివరామకృష్ణ నియమితులయ్యారు ప్రజలకు తనదైన శైలిలో వృత్తిపరంగా న్యాయ సలహాలు అందిస్తూ సేవలందిస్తున్న ప్రముఖ న్యాయవాదిగా అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు సేవలందించి నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంతో ఆనందంగా మరియు గర్వంగా ఉందని అన్నారు అంతేకాకుండా న్యాయవాది కృష్ణ శ్రీ సాయి వసుధ ట్రస్ట్ కు లీగల్ అడ్వైజర్ గా పనిచేస్తూ తన వంతు సహకారాలను అందిస్తున్న నేపథ్యంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సౌదరి వెంకట సుబ్బారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

## శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో డబల్యూ.హెచ్.సి అమ్మాజీ,డబల్యూ.పి.సి ధనలక్ష్మి మహిళలకు శక్తి యాప్ పై.అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో శక్తి యాప్ డౌన్లోడింగ్ చేయించి ,దాని ఆవశ్యకత, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ అవేర్నెస్ గుట్కా గంజాయి వంటి మత్తుపానీల వల్ల కలిగే అనర్థాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారు వివరించారు. అనంతరం యాప్ ను ఎలా ఉపయోగించాలో తెలియజేశారు. వీటితో పాటు టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112, 1098, 181, 1091, 1930, 1972 గూర్చి, అత్యవసర పరిస్థితి లో, ఎలా వినియోగించుకోవాలో,ప్రమాదకర పరిస్థితుల్లో బాధితులు పోలీసుల నుండి రక్షణ ఎలా పొందాలో వివరించారు. పొక్సో యాక్ట్, బాల్య వివాహాలు, మిస్సింగ్ అయినవారి గూర్చి , మానవ అక్రమ రవాణా తదితర విషయంలు గూర్చి శక్తి టీమ్ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలి

**: కమిషనర్ విజయ సారథి.**

**పాలకొల్లు లో 259 మంది బంగారు కుటుంబాలు 83 మంది మార్గదర్శకులు, నమోదుచేసినట్లు.**

**మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారథి వెల్లడి**



**పాలకొల్లు సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పాలకొల్లు పట్టణంలో పి- 4 కార్యక్రమం అనగా పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ కార్యక్రమంలో 259 మంది బంగారు కుటుంబాలు,83 మంది మార్గదర్శకులను గుర్తించినట్లు మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి తెలిపారు. బంగారు కుటుంబాలను ప్రభుత్వం నిబంధన ప్రకారం పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, విద్య వెనుకబాటు తనం తదితరు వివరాలు ప్రకారం నమోదు చేసినట్లు తెలిపారు. 249 మంది కుటుంబాలను వారి స్తోమత ప్రకారం ఆదుకునేందుకు 83 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చారని కమిషనర్ విజయ సారథి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంతో కొంత బంగారు కుటుంబాలు కు ఆర్థిక వెసులుబాటు దొరుకుతుందని తెలిపారు. బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ విజయ సారథి కోరారు.

## యాజలిలో వినాయక మండపంలో గుండ్రెడ్డి శివ దంపతుల అన్నదానం



**బాపట్ల సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం, యాజలి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఎనిమిది రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో అన్నదానం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, జి ఎస్ ఆర్ వెంచర్స్ అండ్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివ దంపతులు స్వామివారి మండపంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిమలతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో జరుగుతున్న వినాయక ఉత్సవాలు అతి వైభవంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# దివ్యాంగుల హక్కులకు ప్రాధాన్యత కల్పించాలి:

**నందూరి రమేష్**
**పోదూరు తహసీల్దార్ మౌలానా ఫాజిల్ ను గుత్తుల లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించిన దివ్యాంగులు**
**దివ్యాంగుల సమస్యలపై తహసిల్దార్ సయ్యద్ మౌలాన పాజిల్ కు వినతి పత్రం అందజేత**



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోదూరు, సెప్టెంబర్ 3 :** దివ్యాంగుల హక్కులు కల్పించేలా బాధ్యత వహించాలని భారత ప్రభుత్వ జాతీయ యువజన అవార్డు గ్రహీత, దివ్యాంగ్ మహా సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు, దివ్యాంగుల హక్కుల చట్టం రూల్ అమలు కమిటీ జిల్లా సభ్యుడు నందూరి రమేష్ అన్నారు.పోదూరులో బుధవారం దివ్యాంగుల సమైక్య నాయకుల సమావేశం గుత్తుల లక్ష్మణ కుమార్, మామిడిశెట్టి శ్రీనివాస్, బిరుదుకోట కుమారి అధ్యక్షతన నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలపై చర్చించి అనంతరం పోదూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల నాయకులు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ కు పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు రేషన్ సరుకులు ఇంటికే ఇవ్వాలని కోరారు. దివ్యాంగులు ప్రభుత్వ కార్యాలయాలకు సులభంగా ప్రవేశించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒంటరిగా ఉన్న దివ్యాంగులను కుటుంబంగా గుర్తించి అంత్యోదయ, అన్నపూర్ణ రేషన్ కార్డులను అర్హులైన దివ్యాంగులకు అందజేయాలని కోరారు. దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించడంలో ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గుడిమెట్ల వెంకటరెడ్డి, బిజెపి నాయకులు గుత్తుల వెంకటేశ్వరరావు, కండిపోయిన సూర్య శేఖర్, కేత సుబ్బారావు, కాటికి రమేష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు 1500 కోట్లు కేటాయింపు



**ములుగు :** సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మంత్రులు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ను పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై సూచనలు చేసారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మహా మేడారం జాతర లోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టండి. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టండని అన్నారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుంది. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలి . సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలి. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నాం. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించింది . అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తాం . జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి గారికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని అన్నారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు మాస్టర్ ప్లాన్ పై ముందుకు వెళ్తాం. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తాం. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని అన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి




**కరీంనగర్ :** ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన లాంగ్వేజ్ లాంతర్న్, ఇంగ్లీష్, హిందీ, తెలుగు క్లబ్కు, సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు కిట్స్ అందజేత

**రామడుగు:** రామడుగు మండల కేంద్రంలోని ఉప తపాల కార్యాలయం వద్ద విశ్వకర్మ యోజన కింద విశ్వబ్రాహ్మణుల లబ్ధిదారులకు బుధవారం కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షులు ఒంటెల కర్ణాకర్ రెడ్డి హాజరై లబ్ధిదారుల కిట్స్ ని పరిశీలించారు. అనంతరం ఒంటెల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 18 కులాల పేదల కోసం ఉపయోగపడే ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఒంటెల కర్ణాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీంద్ర చారి బిజెపి మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఐటీ సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కరాచారి ఓబిసి మోర్చా మండల జనరల్ సెక్రెటరీ వడ్లూరి రాజేంద్ర చారి బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ బిజెపి మాజీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు జిట్ట వేణి అంజిబాబు బిజెపి మాజీ మండల కార్యదర్శి మ్యాడారం సత్యనారాయణ చారి రుద్రారం బూత్ సోషల్ మీడియా కోటగిరి రవీంద్ర చారి బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి అక్కేపల్లి తిరుపతి చారి వెంకటేష్ మైపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర కాలనీలో దీపారాధన కార్యక్రమం





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** వినాయక నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలో దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుడికి పురోహితులు కూనపులి వినయ్ కుమార్ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం ఆరుబయట ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. దీంతోఆ ప్రాంగణం అంతా దీపకాంతులతో కిటకిటలాడింది.

## బిఆర్ఎస్‌కు పార్టీని ధిక్కరించిన కవితపై వేటు వేయడం సరైన నిర్ణయం

**కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**మాజీ మంత్రి మల్లారెడ్డి**

**హైదరాబద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్టీ అధినేత కెసిఆర్.. ఆయన కుమార్తె కవితను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె తన ఎమ్మెల్సీ పదవి కూడా రాజీనామా చేశారు. ఈ విషయంపై తాజాగా మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. బిఆర్ఎస్‌కు పార్టీని ధిక్కరించిన కవితపై వేటు వేయడం సరైన నిర్ణయమని ఆయన అన్నారు. కెసిఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదని.. పార్టీనే ముఖ్యమని ఆయన తెలిపారు. “దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలోనూ జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలే ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం ఆయన పార్టీని నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సిబిఐ మాత్రమే కాదు.. ఎవరు ఏమీ చేయలేరు. సిబిఐ పేరుతో కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టాలని అనుకోవడం కరెక్ట్ కాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోంది” అని మల్లారెడ్డి ) అన్నారు.

## కవిత అన్నీ మార్చేశారు.. ఇంటిపేరుతో సహా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌కు గురైన తర్వాత పార్టీలో రాజకీయ వేడి మరింత రాజుకుంది. ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న పార్టీ శ్రేణులు ఇప్పుడు ఒక కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చాయి. ఇప్పటివరకు ‘కల్వకుంట్ల కవిత’గా ఉన్న ఆమెను... ఆమె భర్త ఇంటిపేరైన ‘దేవనపల్లి కవిత’గా పిలవడం మొదలుపెట్టారు. ఈ అంశం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారనే కారణంతో కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ఆమెపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఆమె దిష్టిబొమ్మలను దహనం చేయడమే కాకుండా, పార్టీ కార్యాలయాల్లోని ఆమె పోస్టర్లు, బ్యానర్లను తొలగించారు. అదే సమయంలో ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఖాతాల్లో ఆమెను పెద్ద ఎత్తున అన్‌ఫాలో చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఆమె ఇంటిపేరు వివాదం ముదిరింది. ‘కల్వకుంట్ల’ అనే ఇంటిపేరును వాడటానికి కవితకు అర్హత లేదని, ఆమెను ‘దేవనపల్లి కవిత’గానే పిలవాలంటూ కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.ఈ వివాదానికి మరింత బలం చేకూరుస్తూ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ‘బీఆర్ఎస్ పార్టీ న్యూస్’ అనే ఎక్స్ (ట్విట్టర్) ఖాతా నుంచి ఒక పోస్ట్ రావడం కలకలం రేపింది. “ఇన్ని రోజులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఫేక్ న్యూస్ బెడద ఉండేది. ఇప్పుడు కొత్తగా దేవనపల్లి కవిత వర్గం నుంచి ఫేక్ సమస్య మొదలైంది. ఐదేళ్ల క్రితం తెలంగాణ భవన్‌లో జరిగిన ఫైర్ యాక్సిడెంట్ వీడియోను ఇప్పుడు జరిగింది అంటూ జాగృతి అల్లరి మూకలు ప్రచారం చేస్తున్నాయి” అని ఆ ట్వీట్‌లో ఆరోపించారు. పార్టీకి సంబంధించిన అధికారిక ఖాతానే ఆమెను ‘దేవనపల్లి కవిత వర్గం’ అని సంబోధించడం, ఆమెకు, పార్టీకి మధ్య దూరం ఎంతగా పెరిగిందో స్పష్టం చేస్తోంది. ఈ పరిణామంతో కవిత వర్సెస్ బీఆర్ఎస్ పోరు మరింత తీవ్రరూపం దాల్చినట్లయింది.

## కవిత కొత్తగా చెప్పిందేమిలేదు

**హైదరాబాద్:** కవిత ఈరోజు ప్రెస్‌మీట్‌లో కొత్తగా చెప్పిందేమీ లేదని, ఆమె ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాల గురించి తాను మాట్లాడదల్చుకోలేదని అన్నారు. కవిత ప్రస్తావించిన మోకిల ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలని ఆయన కోరారు. జడ్పీ అధ్యక్షుడిగా తనను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పానని, కానీ ఆ రోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బంది పెట్టాలని చూసినట్లు కూడా గతంలోనే చెప్పానని అన్నారు.కవిత నేటి ప్రెస్ మీట్‌తో బీఆర్ఎస్ అవినీతి పునాదుల మీద విస్తరించినట్టు తేలిందని రఘునందన్ రావు అన్నారు. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు చేసిన అక్రమాలపై బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

## బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్న అధికారులు

**రంగారెడ్డి :** బాలాపూర్ గ్రామంలో కొలువైన అతిపెద్ద వినాయకుడికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ హైదరాబాద్ కలెక్టర్ హరి చందన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నత అధికారులు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం. నిరంజన్ రెడ్డి మరియు నిర్వాహకులు కలిసి శాలువా తో సత్కరించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు.

## జేఎన్టీయూ గణనాథుడికి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ :** కూకట్ పల్లి జేఎన్టీయూ యూనివర్సిటీలో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని పలువురు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దయాకర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కలిసికట్టుగా ఏర్పాటు చేసుకున్న గణనాథుడి ని దర్శించుకోవడం ఆనందాన్ని కలిగించిందని జేఎన్టీయూ యూనివర్సిటీలో ఉండే విద్యార్థులందరూ విద్యాబుద్ధులతో మంచి ఉద్యోగాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను వారు వెల్లడించారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com